


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

మంగళవారం, 07 అక్టోబర్ 2025

పేజీలు 13







## ఓపీ కష్టాలు తీరెదెన్నడు..?

**అనంతపురం, అక్టోబర్ 06, మేజర్ న్యూస్**

అనంతపురం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అంతా గందర కోల పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వచ్చే రోగులకు బాధలు రోజురోజుకు పెరిగిపోతున్నాయే తప్ప వాటిని తీర్చే మార్గమే కనిపించడం లేదు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సూపరింటెండెంట్ కనీస పర్యవేక్షణను పూర్తిగా మర్చిపోయారని దీంతో ఆసుపత్రి వ్యవహారం పూర్తిగా దిగజారిపోయిందంటూ తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీటికి తోడు ఆర్ఎంవోలు తమ విధుల పట్ల పూర్తి అలసత్వం ప్రదర్శిస్తూ కనీసం వారి బాధ్యతలను పూర్తిగా మరిచిపోయారని విమర్శిస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఓపి పొందాలంటే కష్టాల కడలిని దాటాల్సిన దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని వ్యవహారం అత్యంత అయోమయంగా మారింది.

ప్రస్తుతం ఉన్న సూపరింటెడెంట్ కనీస బాధ్యతలను కూడా నిర్వర్తించలేకపోతున్నారని తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నెల దాటిన ఇప్పటివరకు కనీసం ఒక్క విభాగాన్ని కూడా ఆయన పర్యవేక్షించకపోవడంపై ఆయనకు కనీస అవగాహన లేకపోవడంతోనే ఇంతటి దుర్భరమైన పరిస్థితి నెలకొందని విమర్శిస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని నూతనంగా నిర్మిస్తున్న క్యాజువాలిటీ పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడికే మారిపోయింది. రోగులకు అవసరమైన వాటిపై సత్వర చర్యలు తీసుకుని వాటిని అందుబాటులోకి తీసుకురావాలన్న కనీస బాధ్యతను పూర్తిగా మరిచిపోయారంటూ విమర్శిస్తున్నారు.

- అలసత్వం వీడని అధికార యంత్రాంగం
- రోగుల బాధలు పట్టని వ్యవహారం
- ప్రశ్నార్థకమవుతున్న వైద్యం..
- ఆసుపత్రిలో అంతా గందరగోళం..
- పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టరాజ్యం

మిగతా 2లో..



మారుమూల గ్రామాలకు కూడా

## వైద్య సేవలు అందేలా చేస్తున్నాం..

**మంత్రి సత్యకుమార్ యాదవ్**

**ధర్మవరం అక్టోబర్, 6 మేజర్‌న్యూస్**

మారుమూల గ్రామాలకు కూడా వైద్య సేవలు అందేలా చర్యలు చేపడతామని ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ తెలిపారు. జీఎస్టీ తగ్గింపు ద్వారా అన్ని వర్గాలకు మేలు జరుగుతోందని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ధర్మవరం రూరల్ పరిధిలోని పలు కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మల గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవంలో

మిగతా 2లో..



వికలాంగుల వద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకుంటున్న ఎస్పీ సతీష్ కుమార్


## మీ సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తాం..

**జిల్లా ఎస్పీ సతీష్ కుమార్**

2లో..

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** మీ సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తామ ని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీకి తమ సమస్యలు విన్నవించేందుకు దివ్యాంగులు వచ్చారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ వారి వద్దకే వెళ్లి వారి పరిస్థితులు, సమస్యను అడిగి తెలుసుకున్నారు సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా తెలియజేసి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

మాజీ మంత్రి పేరు చెప్పుకొని ఇప్పటికీ బెదిరింపులు...



## అరకోటి హాంఫట్

ఆలస్యంగా వెలుగు చూసిన సంఘటన..

**ల్యాబ్ టెక్నీషియన్ల ఉద్యోగాలు పర్మినెంట్ చేయిస్తానని లక్షల్లో వసూళ్లు..**

**ఏపీక్రైమ్, మేజర్‌న్యూస్**

అనంతపురం సర్వజన ఆస్పత్రికి అనుబంధంగా ఉన్న మెడికల్ కళాశాలలో జరుగుతున్న అవినీతి అక్రమాలు నిత్యం సంచలనంగా మారుతున్నాయి. మొన్నటికి మొన్న ఇక్కడి కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేసిన డాక్టర్ మాణిక్యాలరావు మెస్ బిల్లుల వ్యవహారంలో తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొని బదిలీ అయిన విషయం విధితమే. అయితే అంతకు ముందే.. ఇక్కడ పనిచేస్తున్న ఓ ల్యాబ్ టెక్నీషియ న్ మరో ఇద్దరు టెక్నీషియన్ లని అడ్డుగా పెట్టు కుని వసూళ్ల పర్వానికి తెర తీశాడు. అసలు విషయానికి వస్తే... సర్వజన ఆస్పత్రికి అనుబంధంగా ఉన్న మెడికల్ కళాశాల ల్యాబ్ టెక్నీషియన్ల కొలువులను

**ల్యాబ్ టెక్నీషియన్‌ల కొంప ముంచిన వారి ఊరు పేర్లతో సహా ఎక్కడ వసూలు చేసింది. ఎంత వసూలు చేసింది పూర్తి ఆధారాలతో మరో కథనంలో పాఠకుల ముందుకు తీసుకొస్తాం..**

మిగతా 2లో..

## అనంతపురం కమలానగర్లో మొబైల్ స్పేర్ పార్ట్స్ దుకాణాల్లో జీరో జీఎస్టీ!..

4లో






## ఓపీ కష్టాలు తీరేది ఎన్నడు..

### మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఆయా విభాగాలలో విధులు నిర్వహి స్తున్న ఉద్యోగులు కనీస బాధ్యతను మరిచిపోయి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నా రని దీనిపై పర్యవేక్షణ లేకపోవడంతోనే ఇంతటి దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొందని విమర్శిస్తున్నారు. ఓపి కోసం వచ్చే వారికి ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించి వెంటనే ఓపిలను అందించే పరిస్థితి కనిపించడం లేదంటూ విమర్శిస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని ప్రధానంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా పర్యవేక్షించాలని కోరుతున్నారు. దీనికి తోడు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని కిందిస్థాయి ఉద్యోగులను పై స్థాయి ఉద్యోగులు తీవ్రంగా భేదాభిప్రాయాలను చూస్తూ వారిపట్ల వివక్ష చూపుతున్నారని పెద్ద ఎత్తున విమర్శలు వెలువెత్తుతున్నాయి. ప్రధానంగా స్థానికంగా ఉంటూ ఆసుపత్రిని పర్యవేక్షించాల్సిన అధికారులు తమ ఏసీ గదులను మాత్రం వదలడం లేదంటూ విమర్శలు వెతుతున్నాయి. ఇప్పటికైనా తమ ముద్దు నిద్రను వీడండి అంటూ వారిని కోరుతున్నారు.

## అరకోటి హాంఫట్...

### మొదటిపేజీ తరువాయి

పర్మినెంట్ చేయిస్తామని ఆశ చూపి ఒక్కొక్కరి నుంచి రూ. 80 వేల మొదలు రూ. లక్షన్నర వరకు వసూలు చేశారు. రోజులు గడిచేకొద్దీ డబ్బులు ఇచ్చిన ల్యాబ్ టెక్నీషన్లలో ఆశలు సన్నగిల్లుతూ.. డబ్బులు తీసుకున్న వారిని నిలదీసే ప్రయత్నం చేశారు. అయితే అసలైన సూత్రధారి.. మీరు నాకు ఏమైనా డబ్బులు ఇచ్చారా తీసుకున్న వారిని అడగాలని తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నాడు. మొత్తం ముగ్గురు కలిసి ట్రయాంగిల్ స్టోరీలా తోటి ల్యాబ్ టెక్నీషియన్ల ను ముంచే ప్రయత్నం చేయడంతో పాటు ఓ మాజీ మహిళా మంత్రి పేరు చెబుతూ అసలు సూత్రధారి కూటమి ప్రభుత్వంలో కూడా బెదిరింపుల పర్వానికి తెరతీయడం గమనార్హం. దాదాపు అరకోటి వరకు చదివించుకున్న పలువురు ల్యాబ్ టెక్నీషియన్లు ప్రజా సంఘాల దృష్టికి విషయం తీసుకెళ్లడంతో కొన్ని ప్రజా సంఘాలు ఏకమై అక్రమంగా డబ్బులు వసూలు చేసిన ఆ ముగ్గురు ల్యాబ్ టెక్నీషియన్లతో పాటు వారికి అండగా నిలుస్తూ వాట్సాప్ మెసేజ్ ల ద్వారా భయ పెడుతున్న వ్యక్తిపై కూడా వ్యతిరేకంగా ప్రత్యక్ష ఆందోళనలకు సిద్ధమవుతున్నారని సమాచారం. మెడికల్ కళాశాల పరువు పోకముందే.. కళాశాల ఉన్నతాధికారులు సర్దుబాటు చర్యలు చేపట్టి ల్యాబ్ టెక్నీషియన్ లకు న్యాయం చేసేరా..?

## మీ సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తాం..

### మొదటిపేజీ తరువాయి

జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యలపై వినతులను స్వీకరించి ఫిర్యాదుదారులతో వారి సమస్యలను తెలుసుకున్నారు. బాధితుల నుంచి వచ్చిన ఫిర్యాదులపై చట్ట పరిధిలో విచారించి న్యాయపరమైనటువంటి వాటికి సత్వరమే న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో కుటుంబ కలహాలు, భూ తగాదాలు, సైబర్ మోసాలు, వరకట్నం వేధింపులు, తదితర వంటి సమస్యలపై 65 ఫిర్యాదులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు మహిళా పిఎస్ స్టేషన్ డిఎస్పి ఆదినారాయణ, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు సిబ్బంది పాల్గొన్నారు.



### మారుమూల గ్రామాలకు కూడా

# వైద్య సేవలు అందేలా చేస్తున్నాం..

### మంత్రి సత్య కుమార్ యాదవ్.

### ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి.. పరిటాల శ్రీరామ్.

ఎప్పుడూ లేని విధంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు... మధుసూదన్ రెడ్డి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్, పరిటాల శ్రీరామ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు. ముందుగా ధర్మవరం మండలంలోని తుమ్మల గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతు సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని కూడా ప్రారంభించారు. అలాగే సూపర్ జీఎస్టీ సేవింగ్స్ కార్యక్రమంపై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో నిర్వహించిన కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ తుమ్మల గ్రామంలో రైతు సేవా కేంద్రం. ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు గత ప్రభుత్వంలో అసంపూర్తిగా నిర్మాణాలు జరిగాయన్నారు. ఈ విషయాన్ని మంత్రి సత్య కుమార్ దృష్టికి తీసుకెళ్లగానే.. వాటిని త్వరితగతిన పూర్తి చేసి ఇవాళ ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ప్రజల డబ్బును దుర్వినియోగం కాకుండా సద్వినియోగం చేసుకునే విధంగా భవనాలను నిర్మించారన్నారు. మంత్రి సత్య కుమార్ ఆధ్వర్యంలో మారుమూల గ్రామాలకు కూడా వైద్య సేవలు అందించే విధంగా ఇలాంటి హెల్త్ సెంటర్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. రెండు, మూడు గ్రామాలకు ఒకచోట హెల్త్ క్యాంపులు కూడా నిర్వహిస్తున్నారని చెప్పారు. ప్రజల వద్దకు వైద్యం తీసుకెళ్లాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. సంక్షేమ పథకాలు గతంలో ఎప్పుడు లేని విధంగా అమలు చేస్తున్నారని, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వం తనవంతుగా అందించే సాయమే ఈ సంక్షేమ పథకాలు అన్నారు. సూపర్ సిక్స్ అయినా ఆటో డ్రైవర్లకు 15వేల రూపాయలు ఆర్థిక సాయం అయినా వారు ఆర్థికంగా బలపడాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యం అన్నారు. రాబోయే రోజుల్లో కొత్తగా పింఛన్లు, ఇళ్లు మంజూరు చేస్తారని చెప్పారు. గత వైసిపి ప్రభుత్వంలో ఇళ్ల నిర్మాణాల పేరుతో వైసీపీ నాయకులు తమ భూములకు ధరలు పెంచుకున్నారన్నారు. ఇలాంటి వాటిని ప్రక్షాళన చేసి త్వరలోనే ఇంటి నిర్మాణాలు చేపడతారని.. అర్హులైన వారికి ఇళ్లు మంజూరవుతాయని వారు తెలిపారు. మరోవైపు మంత్రి సత్య కుమార్ మాట్లాడుతూ గతంలో కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను పక్కదారి పట్టించి దుర్వినియోగం చేశారన్నారు. ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు అలాగే రైతు సేవా కేంద్రాలు ఎక్కడికక్కడ అసంపూర్తిగా మిగిల్చిపోయారన్నారు. వీటన్నింటిని తిరిగి ప్రారంభించే దిశగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఈ ఏడాదిలో 1200 ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. మొత్తం ఒక్కో ఆరోగ్య కేంద్రానికి 55 లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలో వైద్య సేవలు అందించే బిఎస్సి నర్సింగ్ చేసిన సిబ్బందికి సరైన వసతి కల్పించలేదన్నారు. అందుకే వారి కోసం ప్రత్యేకంగా ఒక గదిని నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు పెద్ద ఎత్తున హెల్త్ క్యాంపులు కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో 14 రకాల పరీక్షలు, 105రకాల మందులు ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల గుండె జబ్బులు, క్యాన్సర్ ఎక్కువగా ఉన్నాయని,వీటికి ముందే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రతిరోజు వ్యాయామం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు చేసుకోవాలని సత్య కుమార్ సూచించారు. జీఎస్టీ గతంలో నాలుగు స్లాబులుగా ఉండేదని... వాటిని రెండు స్లాబులకు తగ్గించడం వలన అన్ని వర్గాలకు మేలు జరిగిందన్నారు. నిత్యవసరాల దగ్గర నుంచి రైతులు ఉపయోగించే ట్రాక్టర్ల వరకు ప్రతి ఒక్కటీ ధరలు తగ్గాయన్నారు. జనసేన నేత మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎప్పుడూ లేనివిధంగా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ప్రతి పథకం ద్వారా అర్హులైన అందరికీ పార్టీలకతీతంగా సాయమందుతోందన్నారు. ప్రధాని మోడీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ప్రభుత్వం రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేష్, కమతం కాటమయ్య, మహేష్ చౌదరి, చిగిచెర్ల ఓబిరెడ్డి, హరీష్ బాబు,మద్దిలేటి, మేకల రామాంజనేయులు, గొట్లూరు శ్రీనివాసులు, లక్ష్మన్న,విజయ్ సారధి,మల్లేనిపల్లి చంద్ర,తో పాటు పలువురు అధికారులు, ఎన్డీఏ నాయకులు కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామి దేవాలయ బాధ్యతల అప్పగింత



**అమరాపురం మేజర్ న్యూస్ అక్టోబర్ 06:** మండల కేంద్రంలోశ్రీ ప్రసన్న లక్ష్మీ వెంకటే శ్వర స్వామి దేవాలయ అభివృద్ధి మరియు నిర్వహణ తదితర పూర్తి బాధ్యతలను దేవదాయ శాఖ నుండి ఆర్యవైశ్య సంఘం నకు బాధ్యతలు అప్పగించే కార్యక్రమంలో మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మరియు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు పాల్గొని దేవదాయ శాఖ అధికారి నరసింహరాజు సమక్షంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెంకటసుబ్బయ్య, కార్యదర్శి చంద్రశేఖర్ గుప్తా తదితరుల కు సంబంధిత నకలు పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి ప్రత్యేక పూజలు పాల్గొని అనంతరం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వీరశైవ కళ్యాణమండపంలో ఏర్పాటు చేసిన సమావేశం నందు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ గత పాలకుల స్వార్థ రాజకీయాల కారణంగా శిథిలావస్థకు చేరుకున్న సందర్భంగా ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలో భాగంగా వెంకటేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి బాధ్యతలను ఆర్యవైశ్య సంఘం వారికి అప్పగించినట్లు ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా దేవాలయానికి ప్రభుత్వంతో పాటు టిటిడి బోర్డు ద్వారా కూడా ఆర్థిక సహాయ సహకారాలను అందించి ఆదుకుంటామని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ఆర్యవైశ్యుల విన్నపం మేరకు చింత పండు మార్కెట్ ని కూడా ఏర్పాటుకు సహకరిస్తామన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ ఎన్నికల హామీల భాగంగా ఇచ్చిన వాగ్దానం ప్రకారం దేవాలయ బాధ్యతలను ఆర్యవైశ్యులకు అప్పగించడం జరిగిందని ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకున్న దేవాలయ పునర్నిర్మాణ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి దైవ కార్యాలను చేపట్టాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం మరిచే విచ్చేసిన ప్రముఖులకు ఘనంగా సన్మాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ లక్ష్మీనరసింహం, ఎంపీడీవో రామారావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఆరాధ్య, దేవదాయ శాఖ ఈవో నరసింహారాజు, ఆర్ఐ విన్సెంట్ పాల్, మాజీ జడ్పిటిసి నరసింహమూర్తి, సింగల్ విండో అధ్యక్షుడు గణేష్, జడ్పిటిసి పి ఆర్ నరసింహమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు,

ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్, కృష్ణమూర్తి, చెన్నప్ప, తెలుగు యువత ఉపాధ్య క్షుడు రఘు, మారుతి ప్రసాద్, దాదా, నాగోనపల్లి మంజునాథ్,మాజీ ఎంపీపీ రామిరెడ్డి, డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, ఉపాధ్యక్షుడు స్టూడియో హనుమంతు, గొల్ల మారనపల్లి రామచంద్రప్ప, కుమార్ స్వామి, తిప్పజ్జ మాజీ ఎంపీటీసీ శివకుమార్, డీలర్లు నాగరాజ్, పంచాయతీ కన్వీనర్లు చంద్ర, టిడిపి నాయకులు రామన్న, గోవిందప్ప, నాగరాజు, తమ్ముడే పల్లి ఆర్యవైశ్య సంఘం నాయకులు రాము, మంజు, శ్రీధర్, మంజునాథ్, రాజు, వాదిరాజ్, వేణు, సిద్దేశ్వర, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రత్నశ్రీ చంద్రశేఖర్ గుప్తా, గిరీష్, హేమావతి అశ్వత్ శెట్టి తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహన

**కూడేరు మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ, చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ వారి ఆధ్వర్యంలో సోమవారం ముద్దులాపురంలోని స్కూల్ విద్యార్థులకు ఉద్దేశించి. ఇంటెన్సిఫైడ్ ఐ.ఈ.సి. క్యాంపెన్ హెచ్.ఐ.వి/ఎయిడ్స్‌పై, సుఖవ్యాధులు, క్షయ వ్యాధి, డ్రగ్స్, మాదకద్రవ్యాల పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమములో భాగముగా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలన్న వాటి గూర్చి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అలానే హెచ్.ఐ.వి/ఎయిడ్స్ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లింక్ వర్కర్ రాజేశ్వరి హెడ్మాస్టర్ లక్ష్మీనాయుడు ఆశ వర్కర్ సరోజమ్మ స్టూడెంట్స్ పాల్గొన్నారు.



# జీఎస్టీ సంస్కరణలపై విద్యార్థులకు అవగాహన

**ప్రిన్సిపల్ డాక్టర్ డి ఆదినారాయణ**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ భారం తగ్గించి, అన్ని వర్గాల ప్రజలకు ఊరట కలిగించిందని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి. ఆదినారాయణ తెలిపారు. సోమవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు జీఎస్టీ సంస్కరణ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల వాణిజ్య విభాగం, అర్థశాస్త్ర విభాగం సంయుక్తంగా నిర్వహించిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమానికి ప్రిన్సిపల్ డాక్టర్ డి. ఆదినారాయణ అధ్యక్షత వహించారు. ఇందులో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ జీఎస్టీ 2.0 సంస్కరణల వలన వినియోగదారులకు కలిగే ప్రయోజనాలను వివరించారు. అదేవిధంగా ప్రధాన వక్త అర్థశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ అయ్యన్న జీఎస్టీ ఆవిర్భావం, జీఎస్టీ 2.0లో వివిధ స్లాబ్స్, వస్తువుల పన్ను రేట్లు, వినియోగదారులకు కలిగే ప్రయోజనాలు, ప్రభుత్వం భరించే ఆర్థిక భారం, వస్తువుల అమ్మకాలు, కొనుగోళ్లు, ఉపాధి కల్పన మొదలగు అంశాలపై విశ్లేషణాత్మకంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. వాణిజ్యశాస్త్రం విభాగపు ఇంచార్జ్ ఎం. సిరాజ్ అలీఖాన్, వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు ఎన్. వెంకటేశులు బి రామాంజనేయులు జీఎస్టీ తగ్గింపు పై వినియోగదారులకు లభించే విస్తృత ప్రయోజనాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ జె. కృష్ణవేణి, డి. ప్రభాకర్, రమేష్, జేకేసి నాగేంద్ర, ఎం రమేష్ , విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్లో నాలుగు నాగుపాములు

**సురక్షిత ప్రాంతానికి పంపించిన ఫారెస్ట్ అధికారులు**
**ఫారెస్ట్ అధికారులకు కృతజ్ఞతలు**
**తెలిపిన స్కూలు యాజమాన్యం, విద్యార్థులు**



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణ పరిధిలోని మోడల్ స్కూల్ క్లాస్ రూమ్ లో నాలుగు నాగుపాములు ఉండగా, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు గమనించి ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. ఫారెస్ట్ అధికారులు మోడల్ స్కూల్ లో ఉన్న నాలుగు నాగుపాములను పట్టి, సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అనంతరం ఫారెస్ట్ అధికారులను మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పట్టణ పరిధిలోని శివారులో ఉన్న మోడల్ స్కూల్లో నాలుగు నాగుపాములు చేరి ఉన్నాయని, వాటిని గమనించిన ఉపాధ్యాయులు విద్యార్థులు నా దృష్టికి తీసుకురాగా ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించడంతో, నాలుగు నాగుపాములను పట్టుకొని, సురక్ష ప్రాంతానికి తరలించినట్లు ఆమె తెలిపారు. మోడల్ స్కూల్ లో ఉన్న విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఫారెస్ట్ సిబ్బంది మల్లి, రాము, వాల్యా నాయక్ పాల్గొన్నారు.

## శెట్టూరు గ్రామంలో ఉచిత కంటి మెగా వైద్య శిబిరం



శెట్టూరు, మేజర్ న్యూస్ : కళ్యాణదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే అమిలి నేని సురేంద్రబాబు ఆధ్వర్యంలో కళ్యాణదుర్గం తెలుగు యువ డైనమిక్ హీరో దేవినేని ధర్మ తేజ సూచన మేరకు ఉచిత కంటి మెగా వైద్య శిబిరమును సెట్టూరు గ్రామ సర్పంచ్ ఊరల కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శెట్టూరు టిడిపి గ్రామపంచాయతీ అధ్యక్షులు సోమనాథ్ యాదవ్, బీజేపీ మండల కన్వీనర్ నాగరాజ్ యాదవ్, సెట్టూరు మండల బీసీ సెల్ అధ్యక్షులు చటాకుల రాము, బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ భోగి నగేష్ , బీజేపీ సీనియర్ నాయకులు భోగి నంజుండేశ్వర్, శెట్టూరు తెలుగు యువత నాయకులు చెట్ల మారుతి, మరియు కార్యకర్తలు శెట్టూరు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ మెగా వైద్య శిబిరంనకు శాంతిరాం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సహకారంతో డా తిప్పేస్వామి మరియు వారి మిత్రబృందం కలిసి, శెట్టూరు పంచాయతీలో ప్రతి రెండు నెలలకు ఒకసారి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడుతుంది. సెట్టూరు మరియు పరిసర ప్రాంత ప్రజలకు ఈ ఉచిత కంటి శిబిరము పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసినందుకు కళ్యాణదుర్గం నియోజకవర్గ ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుకి శెట్టూరు గ్రామీణ ప్రాంతవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఆర్టీసీ బస్సుల కోసం విద్యార్థులు పడిగాపులు



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ లో సోమవారం విద్యార్థులు బస్సుల కోసం పడిగాపులు కాశారు. దసరా సెలవులు ముగియడంతో ఆర్టీసీ బస్టాండ్ కు విద్యార్థులు వారి తల్లీదండ్రులు వందల సంఖ్యలో క్యూ కట్టారు. బస్సుల కోసం ఎదురు చూశారు. సమయానికి బస్సులు అందుబాటులో లేకపోవడంతో చాలా ఇబ్బంది పడ్డారు. బస్టాండ్ లో అనంతపురం కు వెళ్లడానికి స్పెషల్ బస్సులు ఏర్పాటు చేయాలని విద్యార్థుల తల్లీదండ్రులు అధికారులను కోరారు.

## చిన్నంపల్లి విద్యార్థికి రాష్ట్రపతి అవార్డు

**అభినందనలు తెలిపిన న్యాయవాది సంపత్ కుమార్**
**రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా అందుకున్న పృథ్వీరాజ్**



శెట్టూరు, మేజర్ న్యూస్ : అనంతపురం యువకుడికి ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ కేటగిరీలో మై భారత్ అవార్డ్ 2022-23 దక్కింది. ఈ అవార్డును రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము న్యూ ఢిల్లీలో అందించారు. శెట్టూరు మండలం చిన్నంపల్లికి చెందిన ముమ్ముల ఈశ్వరప్ప, రత్నమ్మ దంపతుల పెద్ద కుమారుడు పృథ్వీరాజ్ నెల్లూరు విక్రమ సింహపురి యూనివర్సిటీలో చదువుతూ ఎన్ ఎస్ ఎస్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు చేపట్టాడు. దీంతో అతనికి అవార్డ్ దక్కింది. ఈ సందర్భంగా అదే గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది సంపత్ కుమార్ అభినందనలు తెలియజేశారు. సొంత గ్రామానికి చెందిన పృథ్వీ రాజ్ చిన్నంపల్లి గ్రామాన్ని జాతీయ స్థాయిలో గుర్తించేలా చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి అవార్డులు మరెన్నో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## స్వచ్ఛఆంధ్రగా యాడికి పంచాయతీ గుర్తింపు

యాడికి, మేజర్ న్యూస్ : యాడికి పంచాయతీ స్వచ్ఛ ఆంధ్ర అవార్డు నకు ఎంపికైనట్లు సర్పంచ్ పందు అనురాధ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. మొక్కల పెంపకం, శుభ్రత – పరిశుభ్రత, చెత్త కుండీల సద్వినియోగం, ప్రజల ఆరోగ్య స్థితిగతులపై ఎప్పటికప్పుడు అవగాహన సదస్సులు, అనంతరం వాటిని అమలుపరిచే తీరు, తదితర వాటిని అధికారులు ప్రజాప్రతినిధులు విజయవంతంగా నిర్వర్తిస్తున్నందుకు, ఇటీవల కేంద్ర బృందం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పలు అంగన్వాడీ కేంద్రాలు, చెత్తతో సంపద తయారీ కేంద్రాలను పరిశీలించారు. వారి పరిశీలనలో వీటిని అంకితభావంతో ఉత్తమంగా నిర్వహిస్తున్నట్లు తేలింది. కేంద్ర బృందం ఇచ్చిన పలు అంశాలను పరిశీలించిన జిల్లా అధికారులు యాడికి పంచాయతీని స్వచ్ఛ ఆంధ్రగా ప్రకటించినట్లు ఈ ఓ ఆర్ డి శశికళ తెలిపారు. అనంతపురం నందు ఈ అవార్డు అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, ఆర్డిఓ మలోల, డిపిఓ నాగరాజు నాయుడు చేతులమీదుగా సర్పంచ్ పందు అనురాధ అందుకోవడం విశేషం.



## వీఆర్వోలకి ఈ క్రాప్ బుకింగ్ మీద అవగాహన కార్యక్రమం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయములో కార్యాల సిబ్బందికి వీఆర్వోలకు, వివిస్ లకు, తహసిల్దార్ అనిల్ కుమార్ సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. తహసిల్దార్ ఈ సమావేశంలో ప్రజలకు అందించే సేవలలో భాగంగా పిజిఆర్ఎస్, ఈ క్రాఫ్ట్ బుకింగ్, రీ సర్వే, సుమోటో సర్టిఫికెట్స్, చుక్కల భూములు, 22ఏ పెండింగ్ ఫైల్స్ తదితర విషయాలపై అధికారులు సిబ్బందితో చర్చించారు. నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అనిల్ కుమార్, ఏవో పృథ్వి సాగర్, డిప్యూటీ తహసిల్దార్ లు మధుసూదన్ రావు, గురుబ్రహ్మ, ఆర్ ఐ నగేష్ వీఆర్వోలు, వి ఎస్ లు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం కింద అభివృద్ధి పనులపై గ్రామసభ



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప గ్రామంలో అధికారులు, టిడిపి నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొని సోమవారం తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న మసీదు కట్టపై గ్రామ సభ నిర్వహించడమైనది. ఈ గ్రామ సభలో అధికారులు పాల్గొని గ్రామంలో వివిధ అభివృద్ధి పనులు పైన జెపిడిపి, ఉపాధి హామీ పథకం 2026-2027 కీ సంబంధించిన ప్లాన్ తదితర విషయాలు పైన గ్రామ ప్రజలతో చర్చించి ఆమోదించడమైనది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఏపీవో మురళీకృష్ణ, టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, పంచాయతీ సెక్రెటరీ మంజునాథ, ఉపాధి హామీ ఇంజనీర్లు రామకృష్ణ, జయలక్ష్మి టెక్నికల్ అసిస్టెంట్ అవినాష్ , మాజీ ఎంపిటిసి లక్ష్మీబాయి, వీఆర్వో లు, గ్రామసచివాలయం సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం నిల్వలపై దాడులు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండలంలోని లత్తవరం గ్రామ శివారు ఒక ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 50 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సోమవారం వేకువజామున స్వాధీనం చేసుకున్నట్లు తహసిల్దార్ ఎస్ మహబూబ్ బాషా తెలిపారు. గ్రామాల్లో తక్కువ ధరకు కొనుగోలు చేసి ఇతర ప్రాంతాలకు తరలించేందుకు అక్కడ అక్రమంగా చౌక బియ్యం నిల్వ ఉన్నట్లు పక్కాగా సమాచారం అందడంతో పోలీసులతో కలిసి రెవెన్యూ అధికారులు దాడులు జరిపినట్లు వెల్లడించారు. సుమారు 50 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు, అక్కడ రేషన్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచిన వ్యక్తులను గుర్తించాల్సి ఉందని చెప్పారు. అక్రమ బియ్యాన్ని స్టాక్ పాయింట్ కు తరలించి కేసు నమోదు చేయాల్సి ఉందని తహసిల్దార్ ఎస్ మహబూబ్బాషా తెలిపారు.

## ఉపాధి హామీ పథకం పనులు గుర్తింపు కొరకు గ్రామసభ



బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ : గ్రామ పంచాయతీ నందు ఎంపీడీవో ఆధ్వర్యంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నందు పనులు గుర్తింపు కొరకు గ్రామసభ నిర్వహించడమైనది. సదరు గ్రామసభ నందు సంబంధిత అధికారులు పనులకు సంబంధించిన విధివిధానాలను వివరించడమైనది. కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా స్థానిక జడ్పిటిసి సభ్యురాలు ప్రభావతి హాజరు కావడం అయినది. ఆమె మాట్లాడుతూ గ్రామస్తులు అందరూ కూడా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఉపయోగించుకుని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలియపరిచారు. ఈ కార్యక్రమం నందు పంచాయతీ కార్యదర్శి డి రాజేష్, టెక్నికల్ అసిస్టెంట్ హనుమంతరాయుడు, సచివాలయ సిబ్బంది, స్థానిక నాయకులు గ్రామస్తులు పాల్గొనడం అయినది.

## మూడు గ్రామపంచాయతీలకు జిల్లా స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు

### మంత్రిచే ఉత్తమ అవార్డులు అందుకున్న సర్పంచులు

**హిందూపురం మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా గ్రామ పంచాయతీ ప్రజలకు కనీస సౌకర్యాలతో పాటు ప్రజల ఆరోగ్యం బాగు కోసం పరిశుభ్రతలో ప్రత్యేకశ్రద్ధ వహించి ఇటు ప్రజల్లో అటు అధికారులు ప్రశంసలు అందుకున్న 3 గ్రామ




పంచాయతీలు జిల్లా స్వచ్ఛ ఆంధ్ర అవార్డుకు ఎంపిక కావడం జరిగింది. హిందూపురం రూరల్ పరిధిలోని కిరికెర (మేజర్‌పంచాయతీ), తూము కుంట,లేపాక్షి మండలంలోని బిసలమానే పల్లి పంచాయతీల్లో సర్పంచులు కార్యదర్శులు సంయుక్తంగా పరిశుభ్రమైన నీటిసరఫరాతో పాటు డ్రైనేజీలు, వీధులు శుభ్ర పరచడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేయడంతో పైపేర్కొన్న మూడు పంచాయతీలు జిల్లా స్వచ్ఛ ఆంధ్ర అవార్డు కు ఎంపిక చేశారు. ఈ నేపథ్యంలో పుట్టపర్తిలో జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, డిపిఓ సమత, ఎమ్మెల్యే సింధూర రెడ్డి సమక్షంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చేతుల మీదుగా జిల్లా స్వచ్ఛ ఆంధ్ర అవార్డు అందుకున్న సర్పంచుల భాగ్యమ్మ,రత్నమ్మ, నాగేంద్రలు జిల్లా ఉత్తమ గ్రామ పంచాయతీలుగా ఎంపికైన ఆయా సర్పంచులు కార్యదర్శులకు మంత్రి సత్య కుమార్ యాదవ్ కలెక్టర్ శ్యాంప్రసాద్‌లు స్వచ్ఛ ఆంధ్ర అవార్డు (ప్రశంస పత్రం) అందించి అభినందించారు. ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ కనీస మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రత్యేకంగా పరిశుభ్రత పర్యావరణ పట్ల దృష్టి సారించడం తో జిల్లా స్వచ్ఛ ఆంధ్ర అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని సర్పంచులు పేర్కొన్నారు. తమ పాలన ఉన్నంత వరకు పంచాయతీల అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తామన్నారు.

## విప్రోలో ఎస్వీ కళాశాల విద్యార్థికి ఉద్యోగం

### విద్యార్థిని అభినందించిన కళాశాల వైస్ చైర్మన్ చక్రధర్ రెడ్డి

**అనంతపురంరూరల్, మేజర్‌న్యూస్:** నగరంలోని ఎస్వీ డిగ్రీ, పీజీ కళాశాలలో



బీఎస్సీ చదువుతున్న విద్యార్థిని జూటూరు ప్రీతి ప్రముఖ ఐటీ సంస్థ విప్రో లో ఉద్యోగానికి ఎంపికైంది. కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర్ రెడ్డి విద్యార్థిని జూటూరు ప్రీతిని సోమ వారం అభినందించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థిని జూటూరు ప్రీతి ప్రముఖ ఐటీ సంస్థ విప్రోలో ఉద్యోగావకాశం పొందడం ఎస్ వి కళాశాలకు గర్వకారణమని, ఇది మా అధ్యాపకుల కృషి, విద్యార్థుల క్రమశిక్షణ ఫలితమని తెలిపారు. మరింతమంది విద్యార్థులు ఇలాంటి ప్రోత్సాహకర మైన అవకాశాలను సాధించాలని ఆశిస్తున్నామని తెలిపారు. కాలేజీ విద్యార్థు లు ప్రతిభను ప్రదర్శించేందుకు, ప్రఖ్యాత సంస్థల్లో అవకాశం పొందేందుకు తగిన విధంగా శిక్షణ ఇచ్చే దిశగా కళాశాల ఎల్లప్పుడూ కృషి చేస్తోందని కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ.వి.ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏవో.ఎ.శ్రీనాథ్,ప్లేస్మెంట్ అధికారి యస్.సాయిరాం,అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు వాల్మీకి జయంతి వేడుకలు

**రాయదుర్గం, మేజర్‌న్యూస్:** మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను మంగళవారం నిర్వహించనున్నట్లు వాల్మీకి సంక్షేమ సేవాసమితి నియోజకవర్గ అధ్యక్షులు బండి కిష్టప్ప తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. వాల్మీకి జయంతి వేడుకల సందర్భంగా శాంతినగర్‌లోని సీబీఎన్ పార్కు లో ఉన్న భక్త కన్నప్ప విగ్రహానికి పూజలు నిర్వహించిన అనంత రం కోటలోని వాల్మీకి కళ్యాణ మండపం వరకు జయంతి ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు.



మధ్యాహ్నం 12.15 గంటలకు వాల్మీకి కళ్యాణ మండపాన్ని ప్రారంభించ నున్నట్లు ఆయన తెలిపారు. ఈ ప్రారంభోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, ఎంపీ అంబికా లక్ష్మినారాయణ, మాజీ ఎంపీ తలారి రంగయ్య లు ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు. కావున కళ్యాణ మండపం నిర్మాణానికి చేయూతనందించిన దాతలు, వాల్మీకి బాంధవులు, పురప్రముఖు లు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# అనంతపురం కమలానగర్లో మొబైల్ స్పేర్ పార్ట్స్ అమ్మే దుకాణాల్లో జీరో జీఎస్టీ!!

**కొంతమంది మాత్రమే, కొంచెం జీఎస్టీ, కడుతూ వ్యాపారాలు!!**

**40 దుకాణాల్లో ప్రతిరోజు లక్షల రూపాయల వ్యాపారాలు. ప్రభుత్వానికి సున్నా ఆదాయం.**

**నిద్రమత్తులో అధికారులు!!**

**మామూలు తీసుకుంటూ నిద్రమత్తులో ఉన్నట్టు, సర్వత్రా విమర్శలు!!**



**అనంతపురం క్రైమ్, మేజర్‌న్యూస్:** అనంతపురం నగరంలోని కమలానగర్ లో ఉన్న మొబైల్ షాప్‌లలో సుమారు 40షాపులు స్పేర్ పార్ట్స్ అమ్ముతున్నారు మొబైల్ ఫోన్ పౌచ్‌లు, వైర్లు బ్యాటరీల్లో డిస్ప్లేలో మొబైల్ సంబంధించిన అన్ని పరికరాలను అమ్ముతూ ప్రతిరోజు లక్షలాది రూపాయలు సంపాదిస్తున్నారు. 40 దుకాణాల్లోనూ కొద్ది, జీఎస్టీ కడుతూ ప్రభుత్వానికి గండికోడుతున్నారు. గత పది సంవత్సరాల్లో బాడుగలకు వచ్చిన ఈ 40 మంది, వ్యాపారస్తులు సొంత ఓనర్లు అయ్యారంటే ఎంత మేరకు వీరు, ప్రభుత్వానికి సొమ్ము ఎగరగొట్టి వ్యాపారాలు చేస్తున్నారో అర్థమవుతుంది. మీరు వచ్చినప్పటి నుంచి చిన్న చిన్న దుకాణాలు మూతపడి పూర్తిస్థాయిలో దివాలా తీసాయి. అంతేకాకుండా వీరు కమలానగర్ను ఆక్రమిస్తూ పూర్తిస్థాయిలో తమ గుప్పెట్లో పెట్టుకున్నట్లు సమాచారం వీరికి ఎవరు ఏమి చెప్పలేక ఎవరికి చెప్పాలో తెలియక స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు పన్నులు వసూలు చేయాల్సిన అధికారులు మాత్రం మామూళ్ల మత్తులో, జోగుతూ ఉన్నారని విమర్శలు ఉన్నాయి .పూర్తిస్థాయిలో అధికారులు పన్నులు వసూలు చేస్తే కోట్లాది రూపాయలు అదా, చేసే అవకాశం ఉంది. జీఎస్టీలు కట్టకుండా అరకొర జీఎస్టీలు కడుతూ వ్యాపారాలు చేస్తూ కోట్ల సంపాదిస్తున్న 40 మంది వివరాలు మరో సంచికలో,,

### తాడిపత్రి మున్సిపాలిటీకి

# స్వచ్ఛాంధ్ర అవార్డు

### సీఎం చంద్రబాబు చేతుల మీదుగా అవార్డు అందుకున్న మున్సిపల్ కమిషనర్, టిడిపి కౌన్సిలర్లు

### సంతోషం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్


**తాడిపత్రి, మేజర్‌న్యూస్:** విజయవాడలో రాష్ట్రస్థాయిలో స్వచ్ఛాంధ్ర అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సోమవారం నిర్వహించారు. అగ్రస్థానంలో నిలిచిన తాడిపత్రి మున్సిపాలిటీ స్వచ్ఛాంధ్ర అవార్డుకు ఎంపికయింది. మున్సిపల్ కమిషనర్ సబ్బి శివరామ కృష్ణ, టిడిపి కౌన్సిలర్లు కలసి సీఎం చంద్రబాబు చేతుల మీదుగా స్వచ్ఛాంధ్ర అవార్డు అందుకున్నారు. ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, పట్టణ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు తలారి అరుణ, షెక్షావలి, టిడిపి కౌన్సిలర్లు పాల్గొన్నారు.




### స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ అవార్డుల ప్రధానోత్సవాల్లో పాల్గొన్న

# భవానీ రవికుమార్

### అభినందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, స్వచ్ఛ ఆంధ్ర మిషన్ చైర్మన్ పట్టాభి



**అనంతపురం, మేజర్‌న్యూస్ ప్రతినిధి:** స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న విషయం విధితమే. అందులో భాగంగా ప్రభుత్వం స్వచ్ఛఆంధ్రప్రదేశ్ అవార్డులను అందజేస్తూ ప్రోత్సహిస్తోంది. సోమవారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ మిషన్ చైర్మన్ పట్టాభి విచ్చేశారు. అనంతపురం జిల్లా ఉత్తమ అవార్డుకు ఎంపికైన సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, అనంతపురం జిల్లాకు చెందిన స్వచ్ఛ ఆంధ్ర మిషన్ డైరెక్టర్ భవాని రవికుమార్ హాజరయ్యారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వచ్ఛఆంధ్ర మిషన్ లక్ష్యాలను వివరించారు. స్వచ్ఛ ఆంధ్ర మిషన్ డైరెక్టర్‌గా నూతనంగా నియమితులైన జనసేన రాష్ట్ర కార్యనిర్వహణ ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

## సమయపాలన పాటించని ఉద్యోగులు మాకొద్దు?

### సచివాలయానికి తాళం వేసిన గ్రామస్తులు

**కుందుర్పి, మేజర్‌న్యూస్:** ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాలను ఏర్పాటు చేసి ప్రభుత్వం ఉద్యోగులను నియమిస్తే వారు సమయపాలన లేకుండా విధులకు హాజరుకావడంతో ఆగ్రహించిన ప్రజలు ఏకంగా సచివాలయానికి తాళం వేసి సమయపాలని పాటించని ఉద్యోగులు మావద్దంటూ నిరసన తెలియజేశారు. ఈ సంఘటన మండల పరిధిలోని జంబగుంపుల పంచాయతీలో సోమవారం చోటు చేసుకుంది. నిత్యం విధులకు హాజరు కావలసిన సచివాలయ ఉద్యోగులకు 10:40 నిమిషాలైనా సచివాలయంకు హాజరు కాకపోవటంతో ఆగ్రహించిన గ్రామ ప్రజలు సచివాలయానికి తాళం వేశారు. తమ సమస్యలు పరిష్కరించాలంటూ గంపెడు ఆశలతో సచివాలయానికి వచ్చిన ప్రజలకు తాళం వేసిన తలుపులు కనబడడంతో ఆగ్రహం వెలిబుచ్చారు. ఇబ్బందులతో సచివాలయానికి వచ్చే ప్రజలకు సమస్యలు పరిష్కరించాలని ఉద్యోగులు సమయం దాటినా విధులకు హాజరూ కాకపోవటం బాధాకరం. ముఖ్యమంత్రి స్థాయి నుండి ఉన్నత స్థాయి అధికారులు సైతం ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యం చేయొద్దు అంటూ ఆదేశాలున్నా అధికారుల నిర్లక్ష్యం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని ఈ




సచివాలయం ఉద్యోగులు సమయపాలన పాటిస్తూ వారి పరిధిలోని సమస్యలు పరిష్కరించేలా చూడాల్సి అవసరం ఎంతైనా ఉందంటూ గ్రామప్రజలు కోరుతున్నారు.

# గెస్ట్ టీచర్లను కాంట్రాక్టు టీచర్లుగా క్రమబద్ధీకరించాలి

## - మంత్రి సవితమ్మకు విన్నవించిన గెస్ట్ టీచర్ల సంఘం

**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో గెస్ట్ టీచర్లుగా పనిచేస్తున్న వారిని క్రమబద్ధీకరించి కాంట్రాక్టు టీచర్లుగా చర్యలు తీసుకోవాలని గెస్ట్ టీచర్ల సంఘం నాయకులు సోమవారం మంత్రి సవితమ్మకు వినతిపత్రం సమర్పించారు. బీసీ సంక్షేమ శాఖ మరియు జౌళిశాఖ మాత్యులు ఎస్. సవితమ్మ ని విజయవాడలోని విజయబేరి క్యాంప్ ఆఫీస్ నందు మర్యాదపూర్వకంగా రాష్ట్ర అతిథి ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు తెనాలి బాబురావు మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.రవిచంద్ర యాదవ్ నాయకులు దాసు, సుబ్బయ్య, శ్యామ్, మురళీమోహన్ రెడ్డి, రమేష్, బి.బాబురావు, మాణిక్యరావ్ తదితరులు కలిసి మంత్రి సవితమ్మకి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర వ్యాప్తంగా 106 పాఠశాలలో పనిచేస్తున్న అతిథి ఉపాధ్యాయులు 1055 మంది పని చేస్తున్నారు జీవో నెంబర్ పోస్టులను 23 ప్రకారం 715 పోస్టులు మరియు జీవో నెంబర్ 28 ప్రకారం 85 పోస్టులు మొత్తం 800 మంది గెస్ట్ టీచర్లుగా పని చేయడం జరుగుతుందన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల



పనిచేస్తున్న వారికి కాంట్రాక్టు ఉద్యోగులుగా మార్చి ఆదుకోవాలని వారు మంత్రికి విన్నవించారు. ఈ సందర్భంగా మంత్రి కవితమ్మ కూడా తక్షణమే పరిష్కరించడానికి కృషి చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. అవసరమైతే ముఖ్యమంత్రి దిష్టి తీసుకెళ్లి పరిష్కారం మార్గానికి హామీ ఇచ్చినట్లు యూనియన్ నాయకులు పేర్కొన్నారు.

# ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి




**పుట్టపర్తి రూరల్, మేజర్‌న్యూస్ :** ఆశ వర్కర్ల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డి ఎం అండ్ హెచ్ ఓ డిప్యూటీ అధికారి నాగేంద్ర నాయక్ కు వినతిపత్రం అందజేశారు. సోమవారం శ్రీ సత్యసాయి జిల్లా ఆశ వర్కర్ల గౌరవాధ్యక్షులు సాంబశివ జిల్లా ప్రధాన కార్యదర్శి సౌభాగ్య, ఆధ్వర్యంలో పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ ఆశ వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని, ప్రభుత్వ సెలవులు మంజూరు చేయాలని, సంక్షేమ పథకాల అమలు చేయాలని, దహన సంస్కరణల కోసం 20,000 రూపాయలు చెల్లించాలని, ఫైవ్ జి సిమ్ కార్డులు పని భారం తగ్గించాలని, వారు కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాల వలన కార్మికులు, తీవ్రంగా నష్టపోతున్నారని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు విలేజ్ కి క్లినిక్లలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఆశ వర్కర్లను పనిచేస్తున్నారని , పని ఒత్తిడి వలన వారు అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి సౌభాగ్య జిల్లా కమిటీ సభ్యులు రాధా ముంతాజ్ శబరి రమాదేవి తదితరులు ఉన్నారు.

# మహిళపై కుక్క దాడి

### మహిళ వేలుని కొరికేసిన కుక్కలు

### తీవ్ర గాయాలతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చేరిక

**అనంతపురం, మేజర్‌న్యూస్ :** నగరంలోని అరవింద నగర్ నివాసం ఉంటున్న కార్తీ అనే మహిళపై కుక్కలు విచక్షణ రహితంగా దాడి చేసి గాయపరిచిన ఘటన సోమవారం ఉదయం చోటుచేసుకుంది. ఒకసారిగా కుక్కల గుంపు ఆమె మీద దాడి చేయడంతో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. ఏకంగా ఆమె ఎడమచేతి మధ్య వేలును పూర్తిగా



కొరికి ఎత్తుకెళ్లాయని బాధితురాలు తీవ్ర ఆవేదనను వ్యక్తం చేసింది. దీంతో తీవ్ర గాయాల పాలైన ఆమెను అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. తమ కాలనీలో కుక్కల బెడద అధికంగా ఉందని తమను రక్షించాలని అనేకసార్లు మున్సిపల్ అధికారులను కోరిన వారు పట్టించుకోలేదని వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదనను వ్యక్తం చేశారు. ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని దీంతో ఉదయం ఒక్కసారిగా కుక్కల గుంపు దాడి చేయడంతో తీవ్ర గాయాల పాలయిందని వారు ఆవేదనని వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు తగిన చొరవతో కుక్కల బెడద నుంచి తమను రక్షించాలని కోరుతున్నారు.



# స్వచ్ఛాంధ్ర అవార్డు అందుకున్న డీఎం అండ్ హెచ్ఓ

**అనంతపురం, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మకంగా చేపడుతున్న స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహణలో భాగంగా జిల్లాలో అంకితభావంతో పనిచేస్తున్న ప్రభుత్వ శాఖలకు, వివిధ విభాగాలకు సంబంధించి ఎన్నిక చేసిన వారికి జిల్లాస్థాయి అవార్డు వైద్య ఆరోగ్య శాఖకు రావడం జరిగింది. ఈ సందర్భంగా నగరంలోని అలెగ్జెండర్ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈబి దేవి జిల్లా జాయింట్, ఇన్‌చార్జ కలెక్టర్ శివనారాయణశర్మ, ముఖ్యఅతిథి ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ చేతుల మీదగా అవార్డు అందుకున్నారు. అనంతపురంలోని హమాలీ కాలనీ పట్టణ ఆరోగ్య కేంద్రంకు కూడా ఉత్తమ అవార్డు దక్కింది. ఈ రెండు అవార్డులను డీఎం అండ్ హెచ్ఓ అందుకోవడం జరిగింది. కార్యక్రమంలో కార్యాలయం పరిపాలన అధికారి గిరిజా మనోహర్ రావు, డాక్టర్ సురేంద్ర రెడ్డి, హమాలీ కాలనీ వైద్య అధికారి డాక్టర్ సారిక, డెమో నాగరాజు, ఉప డెమో త్యాగరాజు ఆరోగ్య బోధన అధికారి గంగాధర్ వెంకటేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు సహకరించాలి : ఎమ్మార్వో హసీనా సుల్తానా

**పరిగి మేజర్ న్యూస్:**మండలంలోని నరసాపురం పంచాయతీలో భూముల రీసర్వే ప్రక్రియ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రీసర్వేపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఎమ్మార్వో హసీనా సుల్తానా నేతృత్వంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో హసీనా సుల్తానా మాట్లాడుతూ గ్రామాలలో సోమవారం నుంచి రీసర్వే ప్రక్రియకు శ్రీకారం చుట్టామన్నారు. రీసర్వే ప్రక్రియ పూర్తి చేసేందుకు వీఆర్వోలు, సర్వేయర్లు, వీఆర్ఏలతో గ్రామానికి ఏడు బృందాలను నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమీ ప్రభుత్వం నాయకులు టిడిపి మండల కన్వీనర్ గోవింద్ రెడ్డి తిరుమలేష్ గోవింద్ రెడ్డి ఆర్ఐ సిద్దేశ్వర సచివాలయ సిబ్బంది వీఆర్వోలు సర్వేయర్లు పాల్గొన్నారు.



# వినియోగదారుల నుంచి ఒక్కొక్క సిలిండర్ పై రూ.40లు అధికంగా వసూలు

## మల్లికార్జున గ్యాస్ ఏజెన్సీ డెలివరీ బాయ్స్ నిర్వాహకం

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురము రూరల్ మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలకు ప్రభుత్వ సబ్సిడి ద్వారా గ్యాస్ సిలిండర్ల పంపిణిలో హెచ్‌పీ కంపెనీకి సంబందించిన మల్లికార్జున గ్యాస్ ఏజెన్సీ డెలివరీ బాయ్స్ చేతివాటం ప్రదర్శిస్తున్నారు. ప్రజలకు ఇళ్లకు అందచేసే 14.2 కేజిల డోమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధర రూ. 919.50లు మాత్రమే తీసుకోవాలని ప్రభుత్వం, జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదేశాలు పదే పదే జారీ చేసినా... వారి ఆదేశాలను గ్యాస్ కంపెనీల ఏజెన్సీల డెలివర్స్ బాయ్స్ పట్టించుకోవడం లేదు. ముఖ్యంగా మల్లికార్జున గ్యాస్ ఏజెన్సీ డెలివర్స్ బాయ్స్ అనంతపురము రూరల్ మండలంలో సోమవారం ప్రజల ఇళ్లకు సిలిండర్ అందచేసే సమయంలో ఒక్కొక్క సిలిండర్ పై నిర్ణీత ధర రూ.919.50లు కంటే.. రూ. 40లు అధికంగా రూ. 960లు చొప్పున వసూలు చేశారు. సిలిండర్‌పై రూ. 5 నుంచి రూ. 10లు డెలివరీ చార్జెస్ తీసుకుంటే తమకేమి అభ్యంతరం లేదని... ఒకేసారి రూ. 40లు అధికంగా ఇవ్వాలంటే కూలీ పనులు చేసుకునే తాము ఎక్కడి నుంచి తెచ్చివ్వాలని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గ్యాస్ సిలిండర్ కొనాలంటే రూ. 919.50ల డబ్బు కోసమే ఎన్నో ఆగచాట్లు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్యాస్ సిలిండర్ల సరఫరాలో డెలివర్స్ బాయ్స్ అధిక వసూళ్లను నియంత్రించేలా చర్యలు తీసుకోవాలని పలువురు పేద, మధ్యతరగతి ప్రజలు కోరుతున్నారు.

# శ్రీ కాళహస్తి బోర్డు సభ్యులు చిన్నపొల్ల లక్ష్మీనారాయణ గారిని సన్మానించిన నాయకులు



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రాలలో శ్రీకాళహస్తి దేవస్థానం బోర్డు సభ్యులుగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొత్తచెరువు మాజీ జడ్పిటిసి చిన్నపొల్ల లక్ష్మీనారాయణ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. శుక్రవారం శ్రీశైలం శ్రీకాళహస్తి దేవస్థానానికి సంబంధించిన బోర్డు సభ్యులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీకాళహస్తి దేవస్థానం సంబంధించిన 16 మంది సభ్యులను నియమించారు. వారిలో శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం కొత్తచెరువు చెందిన చిన్నపొల్ల లక్ష్మీనారాయణ గారికి అవకాశం కల్పించారు. సోమవారం ఆయన స్వగృహంలో పుట్టపర్తి, 19 వ వార్డు ప్రశాంతి గ్రామం నుంచి నాయకులు తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి అంబులెన్స్ రమేష్, పుట్టపర్తి నియోజకవర్గం తెలుగు యువత ఉపాధ్యక్షుడు మనోహర్ మాల, చిట్టా జనార్ధన్, నేసే చలపతి, రామగిరి శేఖర్ తదితరులు లక్ష్మీనారాయణ గారిని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు, దుశాలవతో సత్కరించారు అనంతరం ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# బోధన తో పాటు క్రమశిక్షణ అవసరం



**హిందూపురం మేజర్ న్యూస్ :** విద్యా బోధన లతో పాటు క్రమశిక్షణ, సంస్కృతి , సాంప్ర దాయాలు ఎంతో ముఖ్యమని నూతనంగా ఎంపికైన ఉపాధ్యా యులకు ఎస్సీఆర్టీ పరిశీ లకులు డాక్టర్ వెంకటేశ్వరరావు సూచించా రు. గత మూడు రోజులుగా హిందూపురం సమీపంలోని బిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో జరు గుతున్న శిక్షణా తరగతులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కాలానుగుణంగా విద్యాబోధన ఉపాధ్యాయులు అలవర్చుకోవా లని, ప్రధానంగా క్షేత్రస్థాయిలో విద్యార్థుల కనుగుణంగా పాఠ్యాంశాలను నేర్పించాలన్నారు. అదేవిధంగా బోధన తో పాటు సాంస్కృతిక సాంప్రదాయా లను అలవర్చుకోవాలన్నారు. ఇదే తరహాలో విద్యార్థులకు కూడా విద్యార్థులకు కూడా బోధించా లన్నారు. దీనికి తోడు సాంఘిక సంక్షేమానికి సమాజ శ్రేయస్సుకు నూతన ఉపాధ్యాయులు దోహదపడాలని సూచించారు. తమ నడవడిక ద్వారా విద్యార్థులకు కూడా అదే తరహాలో వ్యవహరిస్తానన్నారు. అందువల్ల ఉపాధ్యాయులు క్షేత్రస్థాయిలో అందుకు అనుగుణంగా నడుచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మరి ముఖ్యంగా ఆహారం నీరు గాలి వంటి విషయాలు పై విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది అన్నారు. నూతన ఉపాధ్యాయులకు గతంలో ఎప్పుడూ లేనివిధంగా ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఎంతో తోడ్పాటు నిస్తోందన్నారు. ఈ శిక్షణలో ఎంఈఓలు గంగప్ప, శేషాచలం, లక్ష్మీదేవి, ఎస్ ఆర్ బాబా, భారత్ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రతినిధి డాక్టర్ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రొద్దంలో ఘనంగా వాల్మీకి విగ్రహ ఆవిష్కరణ

**హాజరైన ఉమ్మడి జిల్లాలోని వాల్మీకి కుల పెద్దలు**

**రొద్దం, మేజర్ న్యూస్ :** రొద్దంలో ఘనంగా జరిగిన వాల్మీకి విగ్రహ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన అనంతపురం ఎంపి అంబికా లక్ష్మీనారాయణ, బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ భర్త వెంకటేశ్వరరావు, సత్యసాయి జిల్లా రొద్దం మండల కేంద్రంలోని వాల్మీకి సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్ అధ్యక్షతన వాల్మీకి మహర్షి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఎంపి అంబికా లక్ష్మీనారాయణ, బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ భర్త వెంకటేశ్వరరావు హాజరై రిబ్బను కత్తిరించి విగ్రహ ఆవిష్కరణ జరిపించి పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఎంపి అంబికా లక్ష్మి నారాయణ సభా వేదికలో మాట్లాడుతూ వాల్మీకులు సమాజంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని వాల్మీకుల ఎస్టీ రిజర్వేషన్ కొరకు అందరూ కలిసికట్టుగా పోరాడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్, పెందూపురం మున్సిపల్ చైర్మెన్ డిఇ రమేష్ వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డివి అంజనేయులు, రాష్ట్ర అగ్రికల్చర్ మిషన్ డైరెక్టర్ బంగారు కృష్ణమూర్తి, మాజీ వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ పొగాకు రామచంద్ర సోమందేపల్లి ఎంపీపీ గంగమ్మ, వెంకటరత్నం, హిందూపురం పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు కుంటిమద్ది రంగయ్య, కోనాపురం ఈశ్వరయ్య, ముదిగుబ్బ



కొట్టాల శ్రీరాములు, మాజీ జెడ్పిటిసిలు సూర్యనారాయణ, చిన్నప్పయ్య, టిడిపి మండల కన్వీనర్ నరహరి, వైసిపి మండల కన్వీనర్ తిమ్మయ్య టీడీపీ సీనియర్ నాయకులు మాధవ నాయుడు, వెంకట్రామిరెడ్డి, సోమందేపల్లి నీరు గంటి చంద్ర, బెల్లాలచెరువు చంద్ర, అడ్వకేట్ హరి, మాజీ ఎంపీటీసీ చెన్నకేశవులు, డీలర్ల సంఘం అధ్యక్షులు సిద్దన్న, బిజెపి జిల్లా కార్యదర్శి వేణు గోపాల్, మాజీ సర్పంచ్ అశ్వర్థనారాయణ, మరియు జిల్లాలోని వాల్మీకి కుల సంఘాల నాయకులు, మండలంలోని వాల్మీకి పెద్దలు, రొద్దం వాల్మీకి సంఘం సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బ్రిటీష్ సైన్యంతో పోరాడిన వడ్డే ఓబన్న ఆశయాలు స్ఫూర్తిగా తీసుకోవాలి



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : బ్రిటిష్ సైన్యంతో విరోచితంగా పోరాడిన వడ్డే ఓబన్నను పూర్తిగా తీసుకొని వారి ఆశయ సాధనాల కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని దేరంగుల అంజి, మంజుల నరేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణములోని సిరికల్చర్ ఆఫీసర్ దగ్గర గల వడ్డే ఓపన్న 179వ వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తొలి స్వతంత్ర సమరయోధుడు బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా భారతదేశం నుంచి బ్రిటిష్ పాలకులను తరిమి వేయడానికి దాదాపుగా వందల సంఖ్యలో సైన్యం ఏర్పాటు చేసుకొని బ్రిటిష్ వారిపై తిరుగుబాటు చేశారుఅని తెలిపారు. బ్రిటీష్ వారిపై వీరోచితంగా పోరాడి 39 సంవత్సరాల వయసులోనే స్వతంత్రం కోసం అమరుడైన వడ్డే ఓబన్న పోరాటం యావత్తు తెలుగుజాతి గర్వించదగ్గ విషయమని తెలిపారు. స్వాతంత్ర్యం కోసం ఉయ్యాలవాడ నరసింహారెడ్డితో కలిసి బ్రిటిష్ వారి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడిన వీరుడు అని వారు కొనియాడారు. బ్రిటీష్ వలస పాలకుల ఆగడాలు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటం జరిపి వీర మరణం పొందిన వడే ఓబన్న జీవితం ఆదర్శనీయమని తెలుపుతూ స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మల్లెల దివాకర్, మల్లెల నారాయణస్వామి, వల్లెపు సుధాకర్, దేరంగుల సూర్యనారాయణ, కుంచపు శేషు, తదితరులు పాల్గొన్నారు.

## వాస్తవాలు తెలుసుకొని మాట్లాడు ఉషశ్రీ

**బంజారాలను ఉషశ్రీ ఆదుకొన్నది శూన్యం**

**మహిళా పక్షపాతి మంత్రి సవితమ్మ... సీఐ శేఖర్ పై ఆరోపణలు సరికాదు**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి వై సీపీ నాయకులకు ఉషశ్రీ హెూమ్ గాడ్ సుగాలి ప్రియాంక ఆత్మహత్య యాత్నం పై వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని మండల తెలుగుదేశం బంజారాప్ నాయకులు అన్నారు. స్థానిక పార్టీ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాగేనాయక్ మాట్లాడుతూ మైనుదిన్ సఫి అనేవారు వేదిస్తున్నారని ఆరోపిస్తూ సుగాలి ప్రియాంక ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. విషయం తెలిసినా వెంటనే మంత్రి సవితమ్మ విచారించినా తగిన న్యాయం చేయాలనీ పోలీసులను ఆదేశించారు. ఐతే రాజకీయ లబ్ది కోసం ఉషశ్రీ వాస్తవాలు తెలుసుకోకుండా తప్పుడు ఆరోపణను చేయడం సరికాదన్నారు. పోలీస్ స్టేషన్ వెళ్లి సీఐ శేఖర్ వాస్తలు చెపుతున్న వినకుండా రోడ్డు పై బైటయించి హెూంగార్డ్ కుటుంబాన్ని రోడ్డున పడేసిందా వారు తెలిపారు. గతంలో ప్రియాంక ఆమె భర్తకు గొడవలు ఉంటే వారి మధ్య సక్యత కుదిర్చి ఆమె భర్తకు నాసిన్ లో వంట చేయడానికి ఉద్యోగం తోపాటు వారి ఇద్దరు పిల్లలకు కేంద్రియ స్కూల్ సీట్లు ఇప్పించింది వాస్తవం కాదా అని వారు నిలదీశారు. హెూమ్ గార్డ్ చెల్లీ భర్త మృతి పై సాటి బంజారాలే ఆమెపై ఆరోపణలు చేస్తే సీఐ శేఖర్ ఆమెను రక్షించించలేదా ఇంటిద్దెకట్టలేను అని సీఐని అడిగితే కోటర్స్ లో ఇల్లు ఇచ్చాడని పరిసర ప్రాంతం వాసులు ఇమేపై ఫిర్యాదు చేస్తే ఇల్లు కాళీ చేయని చొప్పడంతో సీఐ పై ఆరోపణలు చేసిందని గత నెలలో ఆమెపై మైనుద్దీన్ కూడా వేడిస్తావుందని పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయకుండా రక్షించాడని వాస్తవాలు తెలుసుకోకుండా మంతి సవితమ్మ సీఐ శేఖర్ పై ఆరోపణలు చేయడం సరికాదని వారు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, మాజీ కన్వీనర్ సోమశేఖర్, సింగిల్ విండో ప్రసిడెంట్ చంద్ర శ్రీధర్, రవినాయక్, జగదీష్ నాయక్, గంగాధనాయక్, మహమ్మద్, బిజెపి నాయకులు లక్ష్మి నారాయణ, బొట్టు శీనతో పాటు ఇతరులు పాల్గొన్నారు.

## రైతుకి చేయూత దేశ ప్రగతికి బాట

**సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్**

**వ్యవసాయ పరికరాలపై జిఎస్టి తగ్గింపులు**



కంబదూరు, మేజర్ న్యూస్ : రైతులకు పన్ను ఉపశమనం విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పరికరాలు వంటి అవసరమైన ఇన్‌పుట్స్ తక్కువ జీఎస్టీ శ్రేణిలో లేక మినహాయింపు కింద ఉండటంతో రైతుల ఖర్చు తగ్గుతుంది. వ్యవసాయ వ్యాపారాలకు ప్రోత్సాహం %-% ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ సౌకర్యం వలన అగ్రో ఇండస్ట్రీస్, గిడ్డంగులు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు మరింత పోటీతత్వం పొందుతూ గ్రామీణ ఉపాధిని పెంచుతాయి. ధరల స్థిరత్వం మరియు పారదర్శకత %-% ఏకీకృత పన్ను వ్యవస్థతో మార్కెట్ సామర్థ్యం పెరిగి రైతులకు, వినియోగదారులకు న్యాయమైన ధరలు అందుతాయి. డిజిటల్ పాలన మరియు వ్యాపార సౌలభ్యం %-% సరళమైన జీఎస్టీ విధానాలు రైతు ఉత్పత్తిదారుల సంస్థలు సహకార సంఘాలు మరింత అభివృద్ధి చెందడానికి తోడ్పడతాయి. జీఎస్టీ 2025 మన దేశానికి వెన్నెముక అయిన రైతు బలోపేతానికి, వృద్ధి %-% సమర్థత %-% సమృద్ధికి తోడ్పడుతుంది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లీలావతి, బాయ్ ఏవో అగ్రికల్చర్ మహేష్, వెలుగు ఏపీఎం రాజశేఖర్, వెలుగు సీసీలు, వివో లీడర్స్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత అయ్యప్ప భక్తుల సంఘం

**చెన్నై కొత్తపల్లి మండల శాఖ అధ్యక్షుడుగా బిల్లే వేణుగోపాల్.**



**చెన్నై కొత్తపల్లి :(మేజర్ న్యూస్)**అఖిల భారత అయ్యప్ప భక్తుల సంఘం చెన్నేకొత్తపల్లి మండల శాఖ అధ్యక్షుడుగా బిల్లే వేణుగోపాల్ ను నియమించినట్లు అఖిల భారత అయ్యప్ప భక్తుల సంఘం జాతీయ అధ్యక్షుడు అడ్వకేట్ వాంద్రాసి పెంచలయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడిగా ఎన్నికైన బిల్లె వేణుగోపాల్ మాట్లాడుతూ నిత్యం అయ్యప్ప భక్తుల అభ్యుదయానికి, సమస్యల పరిష్కారంతోపాటు, అఖిలభారత అయ్యప్ప భక్తుల సంఘం బలోపే తానికి కృషి చేస్తానన్నారు. తనను మండల అధ్యక్షులుగా నియమించిన జాతీయ అధ్యక్షుడు అడ్వకేట్ వాంద్రాసి పెంచలయ్య కు కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు సేవలు అందించండి

**-డీఎం అండ్ హెచ్ ఓ ఈ బి దేవి**

**-ప్రాథమిక వైద్యశాలలో ఘనంగా వినాయక విగ్రహ ప్రతిష్ట**



రాప్తాడు మేజర్ న్యూస్ :గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే రోగులకు ప్రశాంత వాతావరణంలో వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందికి డీఎం అండ్ హెచ్ ఓ ఈ బి దేవి సూచించారు . సోమవారం మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక వైద్యశాలలో వినాయక విగ్రహ ప్రతిష్టను వైద్య సిబ్బంది ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా డీఎం అండ్ హెచ్ ఓ ఈ బి దేవి ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు వేద పండితులు వినాయక విగ్రహానికి ప్రాణ ప్రతిష్ట ,కలశాల హెూమాలు, గణపతి హెూమం తదితర ప్రత్యేక పూజలు నిర్వహించి వైద్య సిబ్బందికి తీర్థప్రసాదాలను అందజేశారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్ యుగంధర్ , డిపిఎమ్ఓ శ్రీనివాసరెడ్డి ,ఎంపీడీవో విజయలక్ష్మి , తహసిల్దార్ విజయ్ కుమారి, సర్పంచ్ సాకే తిరుపాల్ ,మండల కన్వీనర్ పంపుకొండప్ప ప్రాథమిక వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## పెళ్లి కాలేదని యువకుడు ఆత్మహత్య



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కోటకు చెందిన తొండమల్ల మహేష్ (37) తనకు పెళ్లి కాలేదని, మనస్థాపంతో క్షణికమైన ఆవేశంలో ఇంట్లోనే చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. వన్ టౌన్ పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మృతుడు తొండమల్ల మహేష్ లోని కోటలో ఉంటూ ఎల్సికేపురంలో ఓ దుకాణంలో కూలీగా, గేట్లో సెక్యూరిటీ గాటుగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. కానీ గత 15 సంవత్సరాలుగా పెళ్లి కోసం ఎన్ని ప్రయత్నాలు చేసినా, కుదరక పోవటంతో ప్రతిరోజు మనోవేదనకు గురయ్యేవాడు అని తెలిపారు. దీంతో దినచర్యలో భాగంగా సోమవారం కూడా పనికి వెళ్లి వస్తానని తల్లితో చెప్పి వెళ్లిపోయాడు. తిరిగి తల్లిదండ్రులు లేని సమయంలో ఇంట్లోనే ఉరి వేసుకొని మృతి చెందాడని తెలిపారు. దుకాణ యజమాని మహేష్ పనికి రాకపోవడంతో ఫోను చేయగా స్విచ్ ఆఫ్ అయింది. సమాచారాన్ని తల్లిదండ్రులకు తెలియజేశాడు. తీరా ఇంటి దగ్గరకు వెళితే చీరతో ఉరి వేసుకున్నట్లు వారు తెలిపారు. తల్లిదండ్రులైన లేట్ రామాంజనేయులు తల్లి సుబ్బమ్మకు ఒకే ఒక కుమారుడు సంతానముగా ఉన్నాడు. అటు భర్తను, ఇటు కుమారుని కోల్పోయి దుఃఖ సాగరంలో ఆ కుటుంబం వెళ్లిపోయింది. కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని తెలిపారు. వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. తదుపరి మృతదేహాన్ని ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అందజేశారు.

## పసుపుల ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి స్వచ్ఛ అవార్డు



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్: మండలం పరిధిలోని సిద్ధరాంపురంలో నిర్వహిస్తున్న పసుపుల ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి స్వచ్ఛ అవార్డు వచ్చింది. ఫ్యాక్టరీ నిర్వహణలో పరిశుభ్రతకి ప్రాధాన్యత ఇచ్చినందుకుగాను ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ చేతులమీదుగా కంపెనీ డైరెక్టర్ హనుమంత్ రెడ్డి ఈ అవార్డు అందుకున్నారు. కంపెనీ ఎండి శ్రీరామ రెడ్డి మాట్లాడుతూ అవార్డు కంపెనీకి రావడం సంతోషంగా ఉందని ఉత్పత్తులను నాణ్యతగా పరిశుభ్రతగా తయారు చేసే విషయంలో రాజీ పడమని తెలిపారు.

# మలేషియాకు చెందిన సత్య భక్తుడు బొగ్గలపల్లికి వాటర్ ప్లాంట్ వితరణ

**నల్లమాడ, మేజర్‌న్యూస్:** మండలంలోని బొగ్గలపల్లి గ్రామ ప్రజలు మంచినీటి ఎద్దడిని ఎదుర్కొంటున్న సమస్యను సత్యసాయి ట్రస్ట్ సహకారంతో మలేషియాకు చెందిన సత్యసాయి బాబా భక్తుడు మహేం ద్రన్ అరుముఖం అత్యాధునిక శుద్ధ జల యంత్ర కేంద్రాన్ని వితరణ చేసి సోమ వారం ప్రజల దాహార్తి కి శాశ్వత పరిష్కారం చూపారు. ఎన్నో ఏళ్లుగా స్థానికంగా ప్రజలు ఎదుర్కొం టున్న నీటి సమస్యకు సత్యసాయి బాబాట్రస్ట్ సభ్యులు రత్నాకర్ బాబా ఆదేశాల మేరకు సత్యసాయి బాబా సేవా సంస్థల నేషనల్ సేవా కోఆ ర్డినేటర్ కోటేశ్వర రావు, సత్య సాయి గ్లోబల్ కౌన్సిల్ మలేషి యాకు చెందిన మహేంద్రన్ అరు ముఖం, బాబ్, గీలా అందించిన త్రాగునీటి శుద్ధి జల యంత్ర కేంద్రాన్ని వారు ప్రారం భించారు. ఈ మినరల్ వాటర్ ప్లాంట్ స్థాప నకు, తన స్థలాన్ని ఇచ్చి, ప్రత్యేక కృషి చేసిన సత్యసాయి బాబా భక్తుడు బొగ్గలపల్లికి చెందిన మోపురి సురేష్. బాబాభక్త బృందం. గ్రామస్తులు ప్రత్యేకంగా సత్కరించి అభినంద నలు తెలియజేశారు. కార్యక్రమంలో సత్య సాయి భక్తులు ట్రస్టు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు. ముఖ్యం గా శుద్ధ జల యంత్రా న్ని ఏర్పాటుచేసి గ్రామస్తులకు మంచి నీటిని అందించిన



దాతలకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియ జేశారు. తొలుత సాయిబాబా భక్తులను డ్రమ్స్ వాయిద్యాలతో వారికి గ్రామస్తులు పూల మాలలు వేసి ఘన స్వాగతం పలకడం జరిగింది. కార్యక్రమంలో సాయిబాబా భక్తులతో పాటు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం

**పుట్లూరు, మేజర్‌న్యూస్ :** పుట్లూరు మండలంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద దాతల సహాయంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద 103 వ సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు దాతలు తెలియజేశారు. అన్ని దానాలకన్న అన్నదానం చాలా గొప్పదని వారు తెలియజేశారు. పురాతనమైన గుడి అభివృద్ధి పనులు కూడా చేపడుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజేపి పార్టీ అసెంబ్లీ కోకన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి, దాతలు ఓబులేసు, రామచంద్రారెడ్డి, సుబ్బయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

## హిందూపురంలో మెగా జాబ్ మేళా

### పాల్గొననున్న బహుళ జాతి కంపెనీలు
### యువతి యువకులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్

**హిందూపురం, మేజర్‌న్యూస్:** హిందూపురం ఎస్.డి.జీ.ఎస్. కాలేజ్‌లో 2025 అక్టోబర్ 10వ తేదీ ఉదయం 9 గంటల కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా జరగనుందని, 15 బహుళ జాతి కంపెనీలతో ఈ మెగా జాబ్ మేళాను నిర్వహించబోతున్నారని ఈ సదవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి సురేంద్ర తెలిపారు ఈ మేళాలో టెక్ మహీంద్రా, హెచ్ డి ఎఫ్ సి, పేటీఎం, హెచ్ ఆర్ వన్ సొల్యూషన్స్, డోగో డ్రోన్స్, యాక్ట్ ప్రైవేట్ లిమిటెడ్, జస్ట్ డయల్, డాక్టర్ రెడ్డీస్, కేఐఎంఎల్, హుండై మొబిస్ వంటి 15 బహుళ జాతి కంపెనీలు పాల్గొంటాయి. పదవ తరగతి నుంచి పీజీ, బీటెక్ వరకు విద్యార్హత కలిగిన 18 నుంచి 35 ఏళ్ల నిరుద్యోగ యువకులు, యువతులు ఆధార్, విద్యార్హత పత్రాల జిరాక్స్, రెండు ఫోటోలు తీసుకురావాలి. ఎంపికైన వారికి రూ.10,000–35,000 వరకు జీతం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టిపిఎస్ చంద్రమ్మ, జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణ, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ శివప్రసాద్, ఏడి చేనేత జౌళిశాఖ రామకృష్ణ పాల్గొన్నారు. వివరాలకు: 9676706976 రిజిస్ట్రేషన్: https://naipunyam.ap.gov.in/user-registration



## సాగుభూమికి పట్టాలు ఇవ్వాలని డీటీకి వినతి

**ఓబులదేవరచెరువు, మేజర్‌న్యూస్:** మండలంలోని ఇనగలూరు ఎస్సీ కాలనీ లో నిరుపేద కుటుంబాలు సాగు చేసుకుంటున్నా పడమటి భాగాన ఉన్న



సర్వే నంబర్ 250, 267–1లో ఖాళీగా ఉన్న భూమికి సంబంధించి పట్టాలు మంజూరు చేయాలని సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసుల రెడ్డికి వివిధ పత్రం అందజేశారు. వ్యవసాయకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బి.కదిరప్ప మాట్లాడుతూ ఇనగలూరు ఎస్సీ కాలనీకి చెందిన కుటుంబాల వారు సాగుచేసుకుంటున్న భూమికి పట్టాలు మంజూరు చేయాలని విన్న వించారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిరుపేదలకు పట్టాలు మంజూరు అయ్యేలా చూడాలని విన్నవించారు. వింత పత్రం అందజేసిన వారిలో సిపిఐ మండల కార్యదర్శి చలపతి నాయుడు, సహాయ కార్యదర్శి రవీంద్ర, మహిళా సంఘం అధ్యక్షులు రత్నాబాయి, కాలనీవాసులు పాల్గొన్నారు.

# గ్రామ సచివాలయాలను ఆకస్మిక తనిఖీలు చేసిన ఎంపీడీఓ

**నల్లమాడ, మేజర్‌న్యూస్:** మండలంలోని పలు గ్రామ సచి వాలయాలను, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన మామిడి తోటల పెంపకం, ప్రజా సమస్యలపై మండల పరిషత్ అభివృద్ధి అధికారి గంధం శ్రీనివాసులు తనిఖీలు చేశారు. సోమవారం దొన్నికోట గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసి సచివాలయ సిబ్బంది హాజరు, ప్రజా సమస్యల పరిష్కారానికి చేస్తున్న చర్యలు గూర్చి సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పులగం పల్లి గ్రామంలో గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసి, బీసీ కాలనీలో తాగునీటి సమస్యపై స్థానిక సర్పంచ్ ప్రభాకర్ రెడ్డితో కలిసి పర్య టించి వెంటనే సమస పరిష్కరించినట్లు తెలిపారు. అదే విధంగా సూపర్ జీఎస్టీ అంశాలపై నల్లమాడ లో స్థానిక సచివాన్లయ అధికారులతో కలిసి ట్రాక్టర్ ర్యాలీ నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది ఉన్నారు.



## వైస్ చైర్మన్‌కు ఘన నివాళులు



**తాడిపత్రి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని 9వ వార్డ్ టిడిపి కౌన్సిలర్ సరస్వతి గత కొద్దికాలం అనారోగ్యంతో బాధపడుతూ ఆది వారం కన్నుమూశారు. మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి సోమవారం సరస్వతి స్వగృహానికి వెళ్లి పూల మాలతో ఘన నివాళులర్పించారు. అనంతరం సరస్వతి వార్డు అభివృద్ధిలో చేసిన సేవలను కుటుంబ సభ్యులతో జేసీ పంచుకున్నారు. సరస్వతి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు.

## హమాలీలకు కంటి వైద్యులు నాగరాజు ఆచారి ఉదారత

### 6 మందికి రెండు జతలు చొప్పున యూనిఫామ్ పంపిణీ

**ధర్మవరం టౌన్ మేజర్‌న్యూస్:** ధర్మవరం హిమబిందు కంటి పరీక్ష కేంద్ర డాక్టర్ నాగరాజు ఆచారి పేద హమాలీల పట్ల తమ ఉదారతను చాటుకున్నారు. ధర్మ వరం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో హమాలీలుగా పని చేస్తున్న ఆరు మందికి హిమబిందు కంటి పరీక్ష కేంద్రం తరపున డాక్టర్ నాగరాజు ఆచారి రెండు జతలు చొప్పున యూనిఫారమును పంపిణీ చేశారు. డాక్టర్ నాగరాజు ఆచారి మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థలోని కార్గో చేస్తున్న హమాలీలు సేవలు అనన్యమైనవని, ఇప్పటికే రాష్ట్రంలో కార్గో సేవలో ధర్మవరం ఆర్టీసీ మంచి గుర్తింపు పొందిందని తెలిపారు. నా వంతుగా హమాలీలకు యూనిఫారం ఇవ్వడం నాకెంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. అనంతరం హమాలీల తరపున డిపో మేనేజర్ సత్యనారాయణ, కార్గో ఏజెంట్లు మహేష్, నరేష్, రమేష్, హమాలీలు డాక్టర్ నాగరాజు ఆచారి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

**అనంతపురం, మేజర్‌న్యూస్:** నగర శివారులోని జాతీయ రహదారి వద్ద ఉన్న బ్రిడ్జ్ సమీపంలో గూడ్స్ రైలు కిందపడి నగర శివారులోని ఏ నారాయణ పురం పంచాయతీకి చెంది న మల్లెల రవికుమార్ అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన సోమవారం చోటు చేసుకుంది. దీంతో స్థానికు లు రైల్వే పోలీసులకు సమాచారాన్ని అందించ డంతో రైల్వే ఎస్సై వెంకటేష్ తన సిబ్బందితో కలిసి స్థానిక ప్రాంతాన్ని పరిశీలించారు. మృతుడు రవికుమార్‌గా గుర్తించమని తెలిపారు. వారి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న మార్చురీకి తరలించామని తెలిపారు.



## స్త్రీ శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్‌కు అంగన్వాడీల సమస్యలపై వినతులు

**అనంతపురం, మేజర్‌న్యూస్:** అనంతపురం నగరానికి విచ్చేసిన రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి ని అంగన్వాడీల అసోసియేషన్ సభ్యులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రాన్ని సమర్పించారు. మూడు నెలలుగా జీతాలు అందగా తీవ్ర అవస్థలు పడుతున్న అధికారులు పట్టించుకోవడం లేదంటూ వారు ఆవేదనను వ్యక్తం చేశారు. అదేవిధంగా కేంద్రాల నిర్వహణకు సంబంధించి నాలుగు నెలలుగా బాడుగలు అందించకపోవడం అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాల నిర్వహణకు సంబంధించి ఇతర బిల్లుల చెల్లింపులో తీవ్ర జాప్యం చేస్తున్నారని దీంతో కేంద్రాల నిర్వహణ అత్యంత దుర్భరంగా మారిందని సంబంధిత అధికారులు స్పందించి వెంటనే తమకు బిల్లులను అందించాలని కోరారు. దీంతో సానుకూలంగా స్పందించిన డైరెక్టర్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతానని తెలియజేశారు.

# "ఖర్మా"సుపత్రి

**ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో సామాగ్రి కరువు**
**చిత్తశుద్ధి లేని సూపరింటెండెంట్**
**పట్టించుకోని ఆర్ఎంవోలు**
**రోగుల బాధలు పట్టని వ్యవహారం**



**అనంతపురం, మేజర్ న్యూస్,** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వచ్చే రోగుల బాధలు వర్ణనాతీతంగా మారాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వచ్చే రోగులకు అందించాల్సిన కనీస సదుపాయాలను కల్పించడంలో అటు సూపరింటెండెంట్ ఇటు ఆర్ ఎం ఓ లు పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని తీవ్రంగా విమర్శిస్తున్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలోనే ఇంతటి దౌర్భాగ్యమైన పరిస్థితికి కారకులు ఎవరు అంటూ ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి సంబంధించిన ఆసుపత్రి సూపరింటెండెంట్, ఆర్.ఎం వోలు కనీస బాధ్యతలను పూర్తిగా మరచిపోయారని తీవ్రంగా విమర్శిస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి రాయదుర్గం నుంచి వైద్య సేవల కోసం వచ్చిన రోగులు కనీసం నడవలేని పరిస్థితి నెలకొని ఉన్న నేపథ్యంలో వారికి లభించిన మరమ్మతుకు గురైన వీల్ చైర్ ద్వారా సంబంధిత విభాగానికి వెళ్లాలని ప్రయత్నించారు. కానీ అది కొంత దూరం వెళ్లిన తరువాత కదల లేని పరిస్థితి నెలకొంది. దీంతో వ్యయ ప్రయాసలు పడి వైద్యం కోసం విభాగానికి చేరాలంటే మోసుకుని వెళ్లాల్సిందే అంటూ అర్థమయింది. ఈ దౌర్భాగ్యానికి కారకులు ఎవరు అంటే ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి సంబంధించిన యాజమాన్యమే ప్రధాన కారణం అంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో ఉన్న సూపరింటెండెంట్ ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ప్రత్యేక వెబ్ సైట్ లో కొనుగోలు చేసి రోగులకు ఉపయోగకరమైన సామాగ్రిని అందుబాటులోకి తీసుకురండి అని ఆయా విభాగాల వారికి ఉత్తర్వులను కూడా జారీ చేశారు. కానీ వారికి తగిన కమిషన్ వారి చేతికి రాదనే దౌర్భాగ్యంతో కొనుగోలు చేయకుండా తీవ్ర నిర్లక్ష్యం చేశారు. దీంతో కనీసం ఆసుపత్రికి అవసరమైన వాటిని కొనుగోలు చేయడంలోనూ తమకు కమిషన్ పోతుందనే నిర్లక్ష్యంతో వారు వ్యవహరించిన తీరు ద్వారా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వచ్చే రోగులకు బాధలు మాత్రం తప్పడం లేదు.

### పర్యవేక్షించని అధికార యంత్రాంగం

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అడుగడుగున నెలకొని ఉన్న సమస్యలను తీర్చేందుకు సంబంధిత సూపరింటెండెంట్ సంబంధిత ఆర్ఎంవోలు కనీస బాధ్యతలను పూర్తిగా మరిచిపోయారని దీనితో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వ్యవహారం రోజురోజుకు దయనీయంగా మారిందంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సంబంధిత ప్రధాన అధికారి మధ్యాహ్నం మూడు దాటితే ఆసుపత్రి వైపుకు కూడా చూడడం లేదంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆసుపత్రిలో ఆక్సిజన్ పనిచేయడం లేదని చెప్పిన కనీసం స్పందించే అధికారులు కరువయ్యారని విమర్శిస్తున్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

## జలహారతిలో ఈత కొట్టిన ఎమ్మెల్యే .మాజీ ఎమ్మెల్సీ గుండుమల





**మడకశిర రూరల్ న్యూస్:**సత్యసాయి జిల్లా మడకశిర మండలం మనూరు గ్రామపంచాయతీలో గల చెరువుకు కృష్ణా జలాలు చేరిన సందర్భంగా..సోమవారం రోజు మడకశిర నియోజకవర్గ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,,రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలతో కలిసి మనూరు చెరువు వద్దకు ర్యాలీగా వెళ్లి ఘనంగా జలహారతి గంగ పూజా నిర్వహించారు.అనంతరం చెరువులోకి దిగి విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఫోటోను పట్టుకుని సంతోషంతో కోలాహలంగా ఈత కొట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ..ఎన్నో రోజుల నుంచి ప్రజలు ఎదురుచూస్తున్న కృష్ణా జలాలను హంద్రీనీవా కాలువ ద్వారా మడకశిర నియోజకవర్గానికి నీరు అందేలా చేసి నియోజకవర్గ ప్రజల కళ్ళలో సంతోషాన్ని నింపిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,కు,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్,కు నా తరపున నా నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు.తెలియజేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వీరితోపాటు నియోజకవర్గ ప్రజలు మహిళలు కూటమి ప్రభుత్వ నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
వాక్ ఇన్ ఇంటర్వ్యూ..
సబ్ ఎడిటర్లు కావలెను..
తెలుగు భాషపై పట్టుండి..
కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉన్న
సబ్ ఎడిటర్లు కావలెను.. సీనియార్టీకి మొదటి ప్రాధాన్యత
కల్పించడం అయినది..
సంప్రదించండి..
రీజనల్ మేనేజర్,
6301107116
నేటి దినపత్రిక సూర్య,
స్థానిక కార్యాలయం,
ఆదిమూర్తినగర్, లిటిల్ ఫ్లవర్
స్కూల్ వద్ద, అనంతపురము

## రూ.4కు పడిపోయిన టమాటో

**కంటతడి పెట్టుకుంటున్న రైతన్నలు**

**అప్పులు చేసి పంట చేతికి రాక లబోదిబోమంటున్న రైతులు**



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : నాలుగు రూపాయలకు పడిపోయిన టమాటో ధర, అప్పులు చేసి పండు సాగు చేసిన పంట కు ధర తక్కువ కావ డంతో లబోదిపోమం టూ రైతు లు కన్నీరు మున్నీరవుతున్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గం అట్టడుగు వెనుకబడిన ప్రాంతంలో రైతులు లక్షలు రూపాయలు అప్పుచేసి టమాటో సాగు వేసిన, చేతిక అందిన టమాటో పంట సరైన ధర లేక చేసిన అప్పులు తట్టుకోలేక నిరుస్తాహంతో రైతులు గురవుతున్నారు. దసరా పండగ ముందు కేజీ టమాటో ఎనిమిది రూపాయల నుండి పది రూపాయలు వరకు ధర పలికింది. అయితే సోమవారం ఏకంగా కేజీ నాలుగు రూపాయలకు పడిపోవడంతో నిరాశకు గురైన రైతులు , ఎంతో శ్రమపడి పండించిన టమాటోను మార్కెట్కు తరలిస్తే, పెట్టిన పెట్టుబడులు రాక, శ్రమపడిన కోత కూలీలు రాక, రవాణా ఖర్చులు కూడా రైతుపై పడడంతో పండించిన టమాటో పంటను రోడ్లపై వదిలేసే దుస్థితి రైతులకు ఏర్పడింది. పండించిన పంటకు దిగుబడి విక్రయదారులు విక్రయించే అరకరా సొమ్ముతో కనీసం పెట్టుబడి పెట్టిన సొమ్ము రాక టమాటోను మార్కెట్కు తరలించలేక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం టమాటో సాగు చేసిన రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని నియోజకవర్గంలోని రైతులు ప్రభుత్వాన్ని విన్నవించుకుంటున్నారు.

## ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి..

**మంత్రి సత్య కుమార్ యాదవ్**



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** – వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతతోనే మన ఆరోగ్యాలు బాగుంటాయని రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు.

సోమవారం సాయంత్రం శిల్పారామం నందు స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర 2025 కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛత అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ మనం అనారోగ్య బారిన పడకుండా మన వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు. ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలను తెలియపరిచారు. స్వచ్ఛత అవార్డుల ప్రధాన ఉత్సవంలో అవార్డు గ్రహీతలు చేసిన సేవలు ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో అందరి భాగస్వామ్యంతోనే జిల్లాకు రెండు రాష్ట్రస్థాయి, 47 జిల్లాస్థాయి అవార్డులు వచ్చాయన్నారు. అందరి భాగస్వామ్యంతోనే జిల్లాకు అవార్డులు దక్కాయన్నారు.పుట్టపర్తి మున్సిపాలిటీనీ ప్లాస్టిక్ ఫ్రీ తీర్చిదిద్దాలన్నారు. ఎమ్మెల్యే పల్లె సింధూర మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలన్నారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్వచ్ఛతను పాటించాలని పర్యావరణాన్ని కాపాడాలన్నారు. స్వచ్ఛతపై ప్రజల్లో చైతన్యం రావాలని అన్నారు. స్వచ్ఛతపై వచ్చిన అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు తెలిపారు. శిల్పారామం ఆవరణలో ఏర్పాటుచేసిన వైద్య ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్ ఏర్పాటుచేసిన స్టాల్స్ ను సందర్శించి స్టాల్ లో ఉన్న వారితో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్న మంత్రి సత్య కుమార్ యాదవ్.అనంతరం స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కార్యక్రమంలో చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.కార్యక్రమం చివరిలో అవార్డు గ్రహీతలకు మంత్రి సత్య కుమార్ యాదవ్, జిల్లా కలెక్టర్ శాంప్రసాద్, స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర , మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను, జ్ఞాపికలను అందజేశారు.ఈ కార్యక్రమంలో స్వచ్ఛత కార్పొరేషన్ డైరెక్టర్లు పర్వీన్ భాను, మంజునాథ్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, అవార్డు గ్రహీతలు పాల్గొన్నారు.

## ఖాద్రీశుడి ఆదాయం రూ. 84.94 లక్షలు



కదిరి, మేజర్ న్యూస్ :పట్టణంలోని శ్రీమద్ ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ఉండి లెక్కింపు కార్యక్రమాన్ని సోమవారం ఆలయ ఈవో వెండిదండి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో లెక్కింపు చేపట్టారు. 501 రోజులకు గాను రూ. 84,94,280 లక్షల నగదుతో పాటు విదేశీ కరెన్సీ యూఎస్ఏ డాలర్స్ 67, నేపాల్ 20, ఇండోనేషియా 2,800 రుపాయ, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ 160, సౌదీ అరేబియా 5 రియల్స్ తో పాటు 6 గ్రాముల బంగారం, 500 గ్రాముల వెండి ఉండి ద్వారా ఆధారంగా వచ్చినట్లు తెలిపారు. ఈ హుండీ లెక్కింపు లో పర్యవేక్షణ అధికారి ప్రసాద్, ఆలయ అధికారులు, సిబ్బంది, కెనరా బ్యాంక్ మేనేజర్, సిబ్బంది స్వామి వారి భక్తులు పాల్గొన్నారు.

# చిత్రపటాలకు పాలాభిషేకం



**చెన్నైకొత్తపల్లి మేజర్ న్యూస్ :** మాట ఇచ్చిన ప్రకారం కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన వాహన మిత్ర ఆటో డ్రైవర్లకు సంవత్స రంనకు 15వేల రూపాయలు తమ అకౌంట్లో జమ అయిన సందర్భంగా చెన్నేకొత్తపల్లి గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు రాప్తాడు శాసన సభ్యురాలు పరిటాల సునీత చిత్రపట లకు ఆటో డ్రైవర్లు మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ముత్యాల రెడ్డి మాజీ అంకె ఎంపీపీ అమరేంద్ర, చెన్నకేశవ గౌడ్, కోళ్లసూరి, మరియు ఆటో డ్రైవర్లు, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా రాజహంస శ్రీనివాస్ జన్మదిన వేడుకలు



**అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** కురవ సంఘం జిల్లా అధ్యక్షులు, రాజహంస శ్రీనివాస్ జన్మదిన వేడుకలు ఆయన కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయనకు పలువురు నాయకులు, కురబ కుల పెద్దలు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రాజహంస శ్రీనివాసులు కురబ విద్యార్థులకు, నిరుద్యోగులకు చేస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు వరప్రసాద్, మల్లికార్జున, రవికుమార్, యాగంటయ్యా, బుల్లె అనిల్, ఆదినారాయణ, శివశంకర్, శ్రీహరి, రవి, కురుబ అనిల్, ప్రకాష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే కాపు జన్మదిన వేడుకలు



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే, భాజపా, రాష్ట్ర ఉపాధ్యక్షుడు అనంతపురం జిల్లా బిజెపి ఇన్చార్జ్ కాపు రామచంద్ర రెడ్డి జన్మదిన వేడుకలను ఆయన అభిమానుల మధ్య ఘనంగా సోమవారం నిర్వహించారు. హీరేహాళ్ మండలంలోని ఇర్దేహాల్ గెట్ సమీపంలో ఉన్న తన వ్యవసాయ క్షేత్రంలో రాయదుర్గం నియోజకవర్గం వ్యాప్తంగా తన అభిమానుల మధ్య సోమవారం ఉదయం నుంచి కోలాహలంగా తమ అభిమానులు కేకుకోసి మిఠాయిలు పంచుకున్నారు. అనంతరం కాపు మాట్లాడుతూ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తూ మోడీ నాయకత్వంలో అద్భుతమైన ప్రగతి సాధిస్తుందని మోడీ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తమ అభిమానులు మాజీ కన్వీనర్, కాపు ప్రధాన అనుచరుడు సిద్దాపురం వన్నూరు స్వామి, జాజరకల్లు సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, వైసీపీ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ల తిమ్మారెడ్డి, ఓబులాపురం సర్పంచ్ మల్లికార్జున, రాయదుర్గం మాజీ యాదవ సంఘం అధ్యక్షుడు సురేష్ యాదవ్, కాపు అభిమానులు మంజునాథ్, ఇమ్రాన్, ఖాసీం పీరా, రైతులకు నియోజకవర్గ వ్యాప్తంగా తమ అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



### ఎస్టీయు రాష్ట్ర కోశాధికారి పుల్లయ్య

**తనకల్లు, మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఫ్యాప్టో ఆధ్వర్యంలో నేడు (ఈనెల 7న) జరుగుతున్న రాష్ట్ర స్థాయి ధర్నా కు ఏపీ స్కూల్ టీచర్స్ అసో సియేషన్ (ఏపీ ఎస్ టిఏ) సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా రాష్ట్ర కోశాధికారి పుల్లయ్య మాట్లాడుతూ రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు గడిచినా ఉపాధ్యాయుల సమస్యలను పట్టించుకోవడం లేదు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలైన బకాయిల చెల్లింపులు, మంచి పీఆర్సీ, మధ్యంతర భృతి, పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలు ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు. రాష్ట్రంలోని అన్ని ఉపాధ్యాయులు ఐక్యంగా ఫ్యాప్టో పిలుపునిచ్చిన **"చలో విజయవాడ"** కార్యక్రమంలో పాల్గొని తమ హక్కుల సాధనకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# జిఎస్టి తగ్గుదలపై హర్షం వ్యక్తం చేసిన మండల క్లస్టర్ ఇంచార్జ్ కాలవ సన్నన్న



### జీఎస్టీపై అవగాహన

**గుమ్మఘట్ట, మేజర్ న్యూస్ :** మండలంలో కేంద్రంలో గుమ్మగట్ట మండల కార్యాలయం నందు సోమవారం జిఎస్టి తగ్గింపు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీపై దేశవ్యాప్తంగా పేద ప్రజల సంక్షేమం కోసం నరేంద్ర మోడీ నేతత్వంలో జిఎస్టిని తగ్గించడంపై మండలం తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ కాలవ సన్నన్న ఆధ్వర్యంలో భారీ ఎత్తున నాయకులు హర్షం వ్యక్తం చేశారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టుతున్న అభివృద్ధి సంక్షేమలను దేశ ప్రగతికి నాంది పలుకుతా అన్నారు. ప్రజలు అవగాహన కలిగి ఉండాలని క్లస్టర్ ఇంచార్జ్ కలవ సన్నన్న, సూచించారు. ఈసందర్భం గా ఎంపీడీవో వి .జయరాములు మాట్లాడుతూ సరుకులను కొనుగోలు చేసే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండా లన్నారు. రూ.200 కు పైబడి కొనుగోలు చేసిన వస్తు వులకు జీఎస్టీ బిల్లు తీసుకోవాలన్నారు. కార్యక్ర మంలో ఏపీవో సురేష్ బాబు, పంచాయతీ కార్యదర్శి లింగరాజు, కేపీ దొడ్డి రాజు, ఎస్ ఎస్ ఎల్ రాష్ట్ర కార్యదర్శి చిన్న కిష్టప్ప ఎంపీడీవో కార్యాలసిబ్బంది సీనియర్ అసిస్టెంట్ ధనుంజయ,గ్రామ సచివాలయ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మిక సంఘంలోకి చేరిక



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండలంలోని ఇనగలూరు అంబేద్కర్ కాలనీ వాసులు, గ్రామీణ ఉపాధి కూలీలు జిల్లా కార్యదర్శి బి.కదిరప్ప ఆధ్వర్యంలో సోమవారం వ్యవసాయ కార్మిక సంఘంలోకి చేరారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బి.కదిరప్ప మాట్లాడుతూ అంబేద్కర్ నగర్ వాసుల ప్రజా సమస్యల పరిష్కారానికి, గ్రామీణ ఉపాధి కూలీలు హక్కుల సాధనకు సాగుభూమి సమస్యలు పైన నిరంతరంగా పోరాటం కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. గ్రామ స్థాయి నుండి కమిటీలు ఏర్పాటు చేసి, గ్రామాల్లో గ్రామీణ ఉపాధి కూలీలు కార్మికులు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలపై సంఘ టితంగా పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ నగర్ వాసులు, మహిళలు, యువతులు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కొత్తగా చేరిన కుటుంబాలను పార్టీ తరఫున స్వాగతించి, సంఘంలో చురుకైన పాత్ర పోషిం చాలని బి.కదిరప్ప పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చలపతి నాయుడు, సహాయ కార్యదర్శి రవికుమార్, సుధాకర్, మహిళా సంఘం అధ్యక్షురాలు రత్నాబాయి, అంబేద్కర్ కాలనీవాసులు అంజనప్ప, రామాంజి, ఈశ్వర్,ఆది, గంగాద్రి, బద్రి, ఓబులప్ప, నాగప్ప, ఆంజనప్ప, చిన్నప్ప, దొడ్డప్ప మహిళల రత్న, మంగమ్మ, లక్ష్మీదేవి, ఆదిలక్ష్మి, గంగులమ్మ, తదితరులు పెద్ద ఎత్తున వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వ ర్యంలో కండువా ఆహ్వానించడం జరిగింది.

## మాదిగల స్మశాన వాటికను కాపాడండి



### ఆర్డిఓ వసంత్ కుమార్ కు ఫిర్యాదు

**కంబదూరు, మేజర్ న్యూస్ :** కంబదూరు మండలంలోని ములకనూరు గ్రామంలో సర్వే నెంబర్ 54/2 లో ఐదు ఎకరాల గవర్నమెంట్ భూమి ఉంది కొన్ని సంవత్సరాల నుండి మాదిగలు ఎవరైనా చనిపోతే ఆ స్థలంలో పూడ్చేవారు, ఇప్పటికి కూడా అక్కడ మాదిగల సమాధులు ఉన్నాయి, కానీ ఇప్పుడు కొంతమంది ఆ భూమిని కబ్జాదారులు ఒక చిన్న సైజు గుడి నిర్మించి గుడి మాటున ఐదు ఎకరాల భూమిని కబ్జా చేసి అందులో గడ్డివాములు పశువులు కట్టేయడానికి మరియు పంట పొలాలకు ఏర్పాటు చేసుకు న్నారు. ములకనూరు గ్రామంలో మాదిగల చనిపోతే పూడ్చుకోవడానికున్న ఏకైక స్థలం అదే కావున కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకుని స్మశాన వాటికను యధావిధిగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీవో కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుల సంఘ నాయకులు ఎమ్మార్పీఎస్ అనంతపురం జిల్లా అధ్యక్షులు సాకే గురుమూర్తి మాదిగ, ఎస్సీ ఎస్టీ జెఏసీ కంబదురు మండల అధ్యక్షులు డాబా రమేష్, ఎమ్మార్పీఎస్ కంబదురు మండల అధ్యక్షులు గంపలరామాంజి, సన్న, తిరుమలేష్, గోపాల్, ఏతిమ్మరాయుడు, తిమ్మరాయుడు, బాబు, రఘు, నాగరాజు, చరణ్, అభి, జాకి, దిలీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై దాడి కుల వివక్షకు నిదర్శనం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై కోర్టులో ఓ న్యాయవాది చెప్పుతో దాడి చేయడం... కుల వివక్షకు నిదర్శనమని ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి విఎం రవిశంకర్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దేశంలో ఎంతటి ఉన్నత స్థాయిలో ఉన్న కుల వివక్షత వెంటాడుతుందని అనడానికి ఈ సంఘటనే నిదర్శనం అన్నారు. అనాగరికత, చదువుకున్న నిరక్షరాసుడు ఇంతటి అఘాయిత్యానికి పాల్పడటం దుర్మార్గమన్నారు. ఈ దాడి రాజ్యాంగం, భారత పార్లమెంట్, భారత అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు పై, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం పై దాడిగా పరిగణించి. దాడి చేసిన న్యాయవాదిపై దేశద్రోహం కేసు నమోదు చేసి శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

### సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి సిగ్గుచేటు

భారతదేశ చరిత్రలో ఎప్పుడు జరగని విధంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పై ఓ న్యాయవాది చెప్పుతో దాడి చేయడం సిగ్గుచేటని, దీనిని ప్రతి భారతీయుడు ఖండించాలని సిపిఎం నగర కార్యదర్శి రామిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సనాతన ధర్మంపై దాడి జరుగుతుందని చెప్పి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై మత ఉన్మాది దాడి చేయడం సిగ్గుచేటని తెలిపారు. నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత భారతదేశ వ్యవస్థలు అన్నిటి పైన మతోన్మాద శక్తులు దాడులు చేస్తున్నాయని ఇప్పుడు సనాతన ధర్మం పేరుతో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయి పై న్యాయవాది ముసుగులో ఉన్న వ్యక్తి చెప్పు విసరడం చూస్తుంటే భారతదేశంలో శాంతి భద్రతలు ఏ విధంగా ఉన్నాయో అర్థం అవుతున్నాయని తెలిపారు. నిత్యం సనాతన ధర్మం గురించి చెప్పే ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ దాడిని ఏ విధంగా చూస్తారో తెలియజెప్పాలని డిమాండ్ చేశారు. సనాతన ధర్మం అంటే ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడమా అని విమర్శించారు. ఇప్పటికైనా భారతదేశంలో జరుగుతున్న పరిణామాలను ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాలని రామిరెడ్డి కోరారు.

## సెక్టోరియల్ పోస్టుల్లో ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లా సమగ్ర శిక్ష సెక్టోరియల్ పోస్టుల్లో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు అన్యాయం జరిగిందని జిల్లా దళిత, గిరిజన సంఘాల ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నోటిఫికేషన్ లో పొందుపరిచిన నిబంధనలను అధికారులు పాటించకుండా ఒకే సామాజిక వర్గానికి చెందిన నలుగురికి పోస్టులు కట్టబెట్టి, ప్రతిభ, అర్హత కలిగిన ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు అన్యాయం చేశారని విమర్శించారు. ఈ నోటిఫికేషన్ రద్దు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. అనంతరం డిఆర్ఓ కు నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దళిత, గిరిజన సంఘాల నాయకులు ఎల్లన్న, కేపీ నారాయణస్వామి, సాకే చిరంజీవి, అక్కులప్ప, పోలా వీరాంజనేయులు, బండి ఓబుళపతి, చిన్నాంజనేయులు, ఎమ్మెస్ ఎఫ్ నగేష్, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేదు



## జడ్పీటీసి పాలే జయరాం నాయక్

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక మహిళలకు ముఖ్యంగా గిరిజనులకు రక్షణ కరువైందని గోరంట్ల జడ్పీటిసి పాలే జయరాం నాయక్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ విధులు నిర్వహిస్తున్న మహిళా హెూంగార్డు సుగాలి ప్రియాంక కార్ డ్రైవర్లు మెహను ద్దీన్, షఫీలు వేధిస్తున్నారంటూ ఆవేదన చెంది ఆదివారం మధ్యాహ్నం వస్మాయిల్ త్రాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం జరిగింది. మహిళా పోలీసులకే రక్షణ కరువైందని, సామాన్య ప్రజలకు న్యాయం ఎలా జరుగుతుందని సూటిగా ప్రశ్నించారు. పెనుగొండ నియోజకవర్గం ప్రాతినిత్యం వహిస్తున్న బీసీ సంక్షేమం చేనేత జౌళీ శాఖ మంత్రి సవితమ్మ సొంత నియోజకవర్గంలో ఇలా జరగడం చాలా బాధాకరమన్నారు. కనీసం మహిళా మంత్రి అయ్యుండి కూడా బాధితురాలు సుగాలి ప్రియాంకను ఇప్పటిదాకా మంత్రి పరామర్శించకపోవడం దురదృష్టకరమని, అయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హెూం శాఖ మంత్రి ఎస్సీ మహిళ అయినా కూడా గిరిజన మహిళలకు రక్షణ లేకుండా పోయిందని రాష్ట్ర హెూంమంత్రి దీనిపై స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువైందని ఇప్పటికైనా సుగాలి ప్రియాంక ఆత్మహత్య చేసుకోవడానికి ప్రేరేపించిన వారిని వెంటనే అరెస్ట్ చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని లేకపోతే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని అయన తెలిపారు.

# నాణ్యతలేని పాలు సరఫరా చేస్తున్న ఏజెన్సీ పై చర్యలు తీసుకోవాలి



## ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చెన్నకేశవులు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** గురుకుల పాఠశాలలకు నాణ్యతలేని పాలను సరఫరా చేస్తున్న సత్య సాయి జిల్లాలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఏజెన్సీ పై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చెన్నకేశవులు డిమాండ్ చేశారు. సోమవారం సత్యసాయి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసి ఆయన మాట్లాడుతూ సత్య సాయి జిల్లాలోని అంబేద్కర్, ఎంజెపి, గిరిజన పాఠశాలలు, కేజీబీవీ పాఠశాలలకు పాలను సరఫరా చేయడానికి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర మిల్క్ డైరీ నిర్వాహకులు నాలుగు నెలల క్రితం టెండర్ దక్కించుకున్నారన్నారు. అయితే ఈ డైరీ నిర్వాహకులు పాఠశాలలకు నాణ్యతలేని పాలను సరఫరాతో పాఠశాలల్లో చదివే పిల్లలు అనారోగ్యాలకు గురవుతున్నారని, టెండర్ నిబంధనలలో కనపరిచన విధంగా ఐ ఎస్ ఐ గుర్తింపు కలిగి ప్రభుత్వ గుర్తింపు కలిగిన డైరీ ద్వారానే నాణ్యత కలిగిన ఫుల్ క్రీం మిల్క్ పాలను సరఫరా చేయాల్సి ఉండగా, కానీ ఈ డైరీ నిర్వాహకులు గుర్తింపు లేని పాలన సరఫరా చేస్తూ.. విద్యార్థులు ఆరోగ్యాలతో చెలగాటమడుతు న్నారని విమర్శించారు. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర మిల్క్ డైరీ పై పూర్తిస్థాయిలో అధికారులు విచారణ జరిపించి ఫర్మ్ గుర్తింపుని రద్దు పరచి శాస్వితంగా బ్లాక్ లిస్టులో పెట్టి, నిర్వాహకు లపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఐ కార్యకర్త కురుగుంట గోవిందు, మాల మహానాడు నాయకులు గడ్డం శ్రీనివాసులు పాల్గొన్నారు.

# స్వదేశీ వస్తువులను కొనుగోలు చేసి... చిన్న పరిశ్రమలను ప్రోత్సహించాలి




## బిజెపి రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి మధుకర్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** దేశ ప్రధాని మోడీ పిలుపు మేరకు దేశంలో ప్రతి ఇంట స్వదేశీ వస్తువులను కొనుగోలు చేసి.. చిన్న పరిశ్రమలను ప్రోత్సహించాలని బిజెపి రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి మధుకర్ పిలుపునిచ్చారు. సోమవారం నగరంలోని జిల్లా బిజెపి కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన "ఆత్మ నిర్బంద్ భారత్ (సంకల్ప అభియాన్) " సన్నాహక నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి మధుకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిసె దేవానంద్, రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాస్, రాష్ట్ర సెల్ కన్వీనర్ కణంపల్లి చిరంజీవి రెడ్డి హాజరయ్యారు.

ఈ సందర్భంగా రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి మధుకర్ జి మాట్లాడుతూ మహాత్మా గాంధీ స్వదేశీ వస్తువులను ప్రోత్సహించాలని నాడు ప్రయత్నం చేశారని, ఆయనను ఆదర్శంగా తీసుకొని నేడు భారత ప్రధాని నరేంద్ర మోడీ స్వదేశీ వస్తువులు భారతదేశంలో ప్రతి ఒక్కరు కూడా నిత్యజీవితంలో వాడాలని పిలుపునిచ్చారన్నారు.దేశంలో తయారయ్యే వస్తువులు మీద ప్రతి ఒక్కరు అవగాహన తెచ్చుకొని వాటిని వాడడం వల్ల దేశ చిన్నచిన్న పరిశ్రమలను ప్రోత్సహించాలాన్నారు. డిసెంబర్ 25 తేదీ వరకు బిజెపి కార్యకర్తలు ప్రతి ఒక్కరు కూడా గ్రామస్థాయిలో వెళ్లి స్వదేశీ వస్తువుల పై ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. చిరు వ్యాపారస్తులకు ప్రభుత్వం తరుపున బ్యాంకు లోన్ లు ద్వారా ఎక్కువ సబ్సిడీ ఇచ్చి ప్రభుత్వం తరపున కూడా తోడ్పాటు కల్పించాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు అశోక్ రెడ్డి,ఆంజనేయులు, శ్రీదేవి, ఆత్మ నెంబర్ భారత్ జిల్లా కమిటీ సభ్యులు సత్యనారాయణ రెడ్డి,దేవరాజు, కవితా శర్మ, సీనియర్ నాయకులు రత్నమయ్య, దేవి రెడ్డి లక్ష్మీదేవి, కిరణ్ గౌడ్,లలిత్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ ప్రసాద్, నాగరాజు, మారుతి గోవింద్ ప్రసాద్, ఆదినారాయణ, జిల్లా కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి




## ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసన్న కుమార్

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని కూటమి ప్రభుత్వం విరమించుకోవాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక గనే నాయక్ భవన్ లో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసన్న కుమార్ మాట్లాడుతూ. విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. చివరికి విద్యను పేద, మధ్య తరగతి వారికి అందకుండా నిర్వీర్యం చేసేవిధంగా అడుగులు వేస్తోందన్నారు. నిర్మాణంలో ఉన్న 10 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను 66 సంవత్సరాల పాటు కారుచౌకగా ప్రైవేటు వారికి కట్టబెడుతున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య విద్య రోజురోజుకి ఖరీదైన సరుకుగా మారుతున్న రోజుల్లో 17 కాలేజీలు వస్తే వైద్య విద్య అందుతుందనే ఆశలతో ఎదురుచూస్తున్న లక్షలాది మంది విద్యార్థులకు ప్రైవేటీకరణతో వారి ఆశలపై నీళ్లు చల్లారన్నారు. గత ప్రభుత్వం 107, 108 జీఓ లకు వ్యతిరేకంగా నాటి ప్రతిపక్ష నాయకుడు లోకేష్ అధికారం లోకి వచ్చాక మాట మార్చి మొత్తం కాలేజీలనే బేరం పెట్టడం సిగ్గుచేటు. పిపిపి విధానం గొప్పదిగా కూటమి నేతలు ప్రచారం చేయడం ప్రైవేటు వ్యక్తుల ఉద్ధరణకే అన్నారు. చివరికి రాజ్యంగ బద్ధ పదవిలో ఉన్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు నర్సీపట్నం కాలేజీ నిర్మాణానికి అనుమతులే రాలేదని చెప్పడం సరికాదన్నారు. కావున అవాస్తవాలు, అబద్ధపు ప్రచారం ఆపి తక్షణమే ప్రైవేటీకరణ నిర్ణయాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

జిల్లా కార్యదర్శి ఓ.పరమేష్ మాట్లాడుతూ. ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేస్తామని చెప్పి 15 నెలలు కావస్తున్న 6,400 కోట్లు విడుదల చేయాల్సి ఉండగా 400 కోట్లు విడుదల చేసి చేతులు దులుపుకోవడం సరికాదని వెంటనే మొత్తం బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఉన్న హాస్టల్లో లో కోకొల్లలుగా సమస్యలు తిష్ట వేశాయని అధికారులు, జిల్లా ప్రజా ప్రతినిధులు చోద్యం చూస్తున్నారని మండిపడ్డారు. వెంటనే హాస్టల్లో సమస్యలు పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మరింత పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు తరిమెలగిరి, సహాయ కార్యదర్శులు వెంకీ, భీమేష్, హారుణ్ రషీద్,శాంతిరాజ్, నగర నాయకులు సాయి, మహేష్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాప్తాడు అభివృద్ధిని ఓర్వలేకనే ఎమ్మెల్యే సునీత పై ప్రకాష్ రెడ్డి విమర్శలు




ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకులు కదిరప్ప, నాగరాజు, రాధాకృష్ణ, నరేష్, పెద్దన్న తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు క్షమాపణలు చెప్పకపోతే ప్రకాష్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తాం

## మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి చేసిన వ్యాకలను తీవ్రంగా ఖండించిన తెదేపా ఎస్సీ సెల్ నాయకులు

**రాప్తాడు మేజర్ న్యూస్ :** రాప్తాడు లో తెదేపా ప్రభుత్వ హయాంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఓర్వలేకే ఎమ్మెల్యే పరిటాల సునీత పై మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి విమర్శలు చేస్తున్నారని, మా ఎమ్మెల్యే సునీతమ్మ పై చేసిన విమర్శలకు బహిరంగంగా క్షమాపణ చెప్పకపోతే ఈనెల 25వ తేదీన నగరంలో ధర్నా నిర్వహించి మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని ప్రకాష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా తెదేపా ఎస్సీ సెల్ నాయకులు ఖండించారు. సోమవారం మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి చేసిన విమర్శలకు స్థానిక తెదేపా కార్యాలయంలో ఎస్సీ సెల్ నాయకులు గంజి నరేష్, కేపీ ముత్యాలు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గంలో అభివృద్ధి జరుగుతుంటే ఎందుకు అనవసర ఆరోపణలు చేస్తున్నావని, నువ్వు ఎం ఎల్ ఏ గా ఉన్న సమయంలోనే రియల్ ఎస్టేట్ వాళ్ళు భూమి కొనాలంటే బయపడేవారని, నీ సొంత ఊరికి కూడా రోడ్ వేయించుకోలేకపోతే పరిటాల సునీత వేయిస్తున్నారని, జాకీ కంపెనీని పరిటాల సునీత తీసుకొని వస్తే కంపెనీ వారి వద్ద నుండి 15 కోట్లు డిమాండ్ చేసింది నువ్వు కాదా అని ధ్వజమెత్తారు. రాప్తాడు నియోజకవర్గంలో ఎస్సీ ఎస్టీ ప్రజలను ఎలా మోసం చేశావో నేను నిరూపిస్తానని, పరిటాల సునీత గెలిస్తే మీసాలు తీయించుకుంటానని అన్నావని మరి నీ వాగ్దానం ఎక్కడ నిలబెట్టుకున్నావని, ప్రశాంతంగా ఉన్న రాప్తాడులో చిచ్చు పెట్టి మాకు మాకు గొడవలు పెట్టేది నువ్వే అని, నీ వెంట కనీసం ఒక ట్రాక్టర్ కు కూడా మనుషులు రాని నువ్వు పరిటాల సునీత గురించి మాట్లాడడం సబబు కాదని, పరిటాల సునీతకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఒకవేళ క్షమాపణలు చెప్పకపోతే ఈ నెల 25న టవర్ క్లాక్ దగ్గర నుండి ధర్నాతో నీ ఇంటిని చుట్టుముడుతామని హెచ్చరించారు.

# ఫిర్యాదుల దినోత్సవానికి అధికారులే కరువు ప్రజా ప్రతినిధుల కనుసన్నుల్లో అధికారులు




## వెలవెలలాడుతున్న మండల పిర్యాదుల దినోత్సవం

**ఆత్మకూరు మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఫిర్యాదుల దినోత్సవం మండలంలో ఒకరిద్దరే అధికారులకే పరిమితమౌతోంది. హాజరైన ఒకరిద్దరూ అధికారులు కూడా సెల్ కాన్ఫరెన్స్ సమాచారానికే పరిమితమవుతున్నారు ఏది ఏమైనా మండలంలో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల దినోత్సవం తూతూ మంత్రంగానే కొనసాగుతుందనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి మండలంలో అధికారులు నిర్వహించే ప్రజా ఫిర్యాదుల దినోత్సవం కార్యక్రమానికి హాజరు కాకపోవడంతో మండల ప్రజలు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్ళవలసి వస్తుందని ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. మండలంలోని ఆయా గ్రామాలలో నెలకొన్న భూపట్టాదారు పాసుపుస్తకాలు చేర్పులు మార్పులు అడంగల్ చేర్పులు మార్పులు గ్రామాలలో నెలకొన్న పారిశుద్ధ పనులు త్రాగునీరు సాగునీరు విద్యుత్ సమస్యలు తోపాటు మౌలిక సదుపాయాల సమస్యలు విద్యార్థుల సమస్యలుగా ప్రజలు ఫిర్యాదులు చేయడం సహజం ఇవన్నీటిని మండలంలో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల సాధారణం చేయడం సాధారణం. ప్రస్తుతం గ్రామ సచివాలయం నిర్వహించడంతో సచివాలయాల్లో సచివాలయ సిబ్బంది మండలంలో అధికారులు నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తుండడంతో ప్రజా సమస్యలు రాతపూర్వకంగా ఎక్కడ రాసి ఇవ్వాలో అర్థం కాకుండా పోతుందని ప్రజలు అటు సచివాలయం ఇటు ఎమ్మార్వో కార్యాలయం అంటూ సందిధంలో పడుతున్నారు సోమవారం వచ్చే నాటికి గ్రామ సంబంధిత సచివాలయ అధికారులు సంబంధిత సమస్యలను తెచ్చే లబ్ధిదారులను మండల ఫిర్యాదుల దినోత్సవానికి వెళ్లకుండా తిప్పుకుంటున్నారని ఆరోపణలు కూడా బలంగా వినిపిస్తున్నాయి. ఏది ఏమైనప్పటికీ గ్రామ సచివాలయాల్లో ప్రజా ఫిర్యాదుల వేదిక సోమవారం నిర్వహించకుండా నేరుగా మండల రెవెన్యూ కార్యాలయంలోనే అన్ని శాఖ అధికారుల సమక్షంలో నిర్వహిస్తే ప్రజా సమస్యలకు పరిష్కారం ప్రజా ఫిర్యాదులకు పరిష్కారం లభిస్తుందని మండల ప్రజలు వాపోతున్నారు ఇటు రెవెన్యూ కార్యాలయంలోనూ ప్రజా సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని పరువులు ప్రజలు రైతులు విద్యార్థులు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# వెయిట్ లిఫ్టింగ్ లో ప్రతిభ చాటిన విద్యార్థి


విద్యార్థి పుష్పావతిని అభినందిస్తున్న హెడ్ మాస్టర్ శ్రీదేవి

**కూడేరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రం లోని కూడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి చదువుతున్న పుష్పవతి అనంతపురం జిల్లాలో శనివారం స్కూల్ గేమ్ ఫెడరేషన్ నిర్వహించిన జిల్లా స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో స్టేట్ కాంపిటీషన్ కి అర్హత సాధించినట్లు పాఠశాల పిడి అక్కులప్ప సోమ వారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూకూడేరు జిల్లా పరిష త్ ఉన్నత పాఠశాల నుండిపుష్పవతి స్టేట్ కాంపిటీషన్ కి అర్హత సాధించడం చాలా ఆన ందంగా ఉందని తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి, ఉపాధ్యాయులు అమ్మాయిని అభినందించారు.

# బెలుగుప్ప కేజీబీవీ పాఠశాలకు స్వచ్ఛ ఆంధ్ర అవార్డు, అందుకున్న ఎస్ ఓ నాగరత్న బాయి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** అన ంతపురం నగరంలోని హొటల్ అలెగ్జాండర్ లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల 2025 కార్యక్రమం సోమవారం నిర్వ హించారు. జిల్లా వ్యాప్తంగా స్వ చ్ఛ ఆంధ్ర అవార్డు ప్రకటించ డంతో బెలుగుప్ప కేజీబీవీ పాఠ శాలకు అవార్డు రావడంతో ఈ అవార్డు ను ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణ, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, ఏపీసి (సమగ్ర శిక్ష) శైలజ వీరి చేతుల మీదుగా బెలుగుప్ప కేజీ బీవీ ఎస్ఓ నాగరత్నబాయి అవా ర్డును సోమవారం అందుకోవ డం జరిగింది. స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర (ఎస్ఏఎస్ఏ) కార్య క్రమాల కింద స్వచ్ఛత కార్యక లాపాలకు చేసిన ప్రశంసనీయమైన పనిని గుర్తించినందుకు, పారిశుధ్య కార్యక్రమాలను ప్రోత్సహించడమే లక్ష్యంగా ప్రతి సంవత్సరం ఈ అవార్డులు ఇవ్వ డం జరుగుతుందన్నారు. 2025 సంవత్సరం అవార్డులలో బెలుగుప్ప కేజీబీవీకి రావడం జరిగిందని తెలిపారు.

# ప్రభుత్వ ఆధ్వర్యంలోనే మెడికల్ కాలేజీల నిర్మాణాలు చేపట్టాలి




**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు ఆర్డీఓ కార్యాలయం ఎదుట సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్లు డివిజన్ కమిటీ కార్యదర్శి బి సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వం మెడికల్ కాలేజీలను పీపీపీ పద్ధతిలో నిర్మాణాలను చేపట్టడానికి చేసుకునే ఒప్పందాలను తక్షణమే రద్దు చేయాలన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పిపిపి పద్ధతిలో నిర్మాణాలను చేపట్టడానికి చేసుకునే ఒప్పందాలను ఉపసంహరించుకుంటూ ప్రభుత్వ ఆధ్వర్యంలోనే మెడికల్ కాలేజీల నిర్మాణాలు చేపట్టాలన్నారు. అనేక రాష్ట్రాలలో పీపీపీ పద్ధతిలో నిర్మించే నిర్మాణాలను పూర్తిగా వ్యతిరేకిస్తూ ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తన అనాలోచిత నిర్ణయాన్ని ఉపసంహరించుకొని, ప్రభుత్వ ఆధ్వర్యంలోనే మెడికల్ కాలేజీలను నిర్మాణాలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వానికి తెలుపుతున్నామన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలోనే మెడికల్ కాలేజీలను నిర్మించాలని డిమాండ్ చేస్తూ ఆర్డిఓ కార్యాలయం గేట్ దగ్గర ధర్నా నిర్వహించారు. తర్వాత ఆర్డిఓ శ్రీనివాసులకు మెమోరాండం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ సభ్యులు రఘునాథరెడ్డి, జిలాన్, రామాంజనేయులు, ఐఎఫ్టియు కమిటీ సభ్యులు రఘు, రామకృష్ణ, భాష, విశ్వనాథ్, గోపి, సురేంద్ర, కృష్ణ, రామంజి ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ) నియోజవర్గం కార్యదర్శి ఆశాబి తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురం జిల్లాలో ఆర్డిటి సేవలను పునరుద్ధరించాలి - సిపిఐ హెచ్చరిక

## అక్టోబర్ 10వ తేదీ నుండి సామూహిక దీక్షలు... 18న పెద్ద ఎత్తున ప్రజా ప్రదర్శన




### రాజకీయాలకు అతీతంగా చేస్తున్న ఉద్యమంలో అన్ని పార్టీలు భాగస్వాములు కావాలని

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ దేవర గుడి జగదీష్ పిలుపు**

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్ పట్టణంలో స్థానిక సీపీఐ బీటి పక్కిరప్ప కార్యాలయం నందు ప్రతిక విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ దేవర గుడి జగదీష్ మాట్లాడుతూ రాయలసీమకు ప్రత్యేకించి అనంతపురంకి ఆర్డిటి ఒక అపన్నహస్తం, దాదాపు సమాంతర ప్రభుత్వ సేవలు ఆర్డిటి అందించింది. ఈ దేశంలో జై సల్మీర్ తర్వాత ఎడారికరణ చెందుతోన్న ఉమ్మడి అనంతపురం జిల్లాల్లో ఇప్పుడు పచ్చని ఉద్యానవన పంటలను పండుతున్నాయి అన్న, అక్కడ జీవితాల్లో వెలుగులు ఉన్నాయ అన్న దానికి మూల కారణం ఆర్డిటి సంస్థ అదేవిధంగా రోడ్డుమీద వికలాంగులు ట్రైసైకిల్లో కదులుతున్నడంటే దాని వెనకాల ఆర్డిటి అనే మూడు అక్షరాల్లుంటాయి. ప్రతి పల్లెల్లో ఊరి మధ్యలో అతని విగ్రహం ఉంది. ఎందుకంటే త్వరగా భద్రా నది వరదల్లో మొత్తం ఊరంతా కొట్టుకుపోగా 386 ఇల్లు కట్టించి ఏకంగా కొత్త గ్రామాన్ని నిర్మించాడు. అదేవిధంగా పల్లెల్లో రోడ్లు త్రాగునీరు, వీధి దీపాల కోసం ప్రజలు ప్రభుత్వం వైపు కన్నా ఆర్డిటి వైపే చూడడం అక్కడ అనంతపురం పరిస్థితి. ఇప్పటికైనా జిల్లాలో ఆర్డిటి సేవలను పునరుద్ధరించకపోతే అందరిని ఏకం చేసి ప్రత్యక్ష కార్యాచరణకు పూనుకొని అక్టోబర్ 10 నుండి గుంతకల్ మున్సిపల్ ఆఫీస్ ముందు సామూహిక దీక్షలు చేపడుతామని, 18వ తేదీ పెద్ద ఎత్తున ప్రజా ప్రదర్శన నిర్వహించి కేంద్ర హొంశాఖకు నిరసన తెలియజేస్తున్నా మన్నారు. ఈ ఆందోళనలు అన్ని జిల్లాలకు వ్యాప్తి చేసి ప్రజలను భాగస్వాములు చేస్తామని కామ్రేడ్ దేవర గుడి జగదీష్ కేంద్ర హొం శాఖ ను హెచ్చరించారు. ఈ పత్రిక సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గోవిందు, ఏఐటియుసి జిల్లా నాయకులు బి మహేష్, పట్టణ కార్యదర్శి గోపి, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి గౌస్, మండల కార్యదర్శి రాము రాయల్, పట్టణ కార్యవర్గ సభ్యులు దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# కనకదాసు జయంతి ఉత్సవాన్ని జయప్రదం చేయండి



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కనకదాస్ కళ్యాణ మండపం నందు నియోజక వర్గ కురుబ సంఘం అధ్యక్షుడు కామక్కపల్లి నాగరాజు అధ్యక్షతన సోమవారం నియోజక వర్గ కుల సోదరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి కురుబ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోరంపల్లి ఆంజనేయులు, కురుబ సంఘం గౌరవ అధ్యక్షులు దురద కుంట దొణస్వామి, మల్లాపురం డీకే రామాంజినేయులు, నీలాస్వామి ముఖ్య అతిథులు గా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాబోవు నెల నవంబర్ 8న కళ్యాణదుర్గం పట్టణం లో రాష్ట్ర స్థాయి కనక దాస్ జయంతి ఉత్సవాలను జరుపుతున్నందున, ప్రతి కురుబ కుటుంబం నుండి విరివిగా తరలి వచ్చి జయప్రదం చేయాలని కుల సోదరులకు పిలుపు నిచ్చారు. అదేవిధంగా కనక దాస్ కళ్యాణమండపం అంచె లంచెలుగా అభివృద్ధి పర్చడానికి తీసుకోవాల్సిన ప్రణాళికలు పై సుదీర్ఘంగా చర్చించారు. కుల సామాజిక చైతన్యం పెంచుకుని, ఇతర కులాలకు దీటుగా ప్రతి అంశం లో ముందడుగు వేయాల్సిన అవసరం ఉందని చెప్పారు.కుల ఉద్యోగులు, వివిధ రాజకీయపార్టీలలో ఉన్న కుల సోదరులు, నియోజక వర్గ పరిధిలోని అన్ని మండలాల కురుబ సంఘం నాయకులు, కుల గురువులు పాల్గొన్నారు. అంతకు మునుపు కనకదాస్ చిత్రపటానికి పూలమాల వేసి పూజలు జరిపారు.

# వడ్డెర సంఘం ఆధ్వర్యంలో వడ్డే ఓబన్న 179వ వర్ధంతి




**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న 179వ వర్ధంతి వేడుకలు జిల్లా వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు కుంచపు వడ్డే వెంకటేశులు, వడ్డే ఓబన్న జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి వడ్డెర సంఘం ముఖ్య నేతలు మల్లెల జయరాం, దేవళ్ళ మురళి, వడ్డే గోపాల్, వడ్డే వేణుగోపాల్ తదితరులు పాల్గొని వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. మొట్టమొదటి స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న ఆశయాలు నేటికీ ప్రేరణగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ వారిపై పోరాడి వీర మరణం పొందిన ఆయన త్యాగాలను గుర్తు చేసుకున్నారు. అలాగే అనంతపురం నగరంలోని నడిమి వంక గంగమ్మ దేవాలయం ప్రక్కన వడ్డే ఓబన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వడ్డే సుధాకర్, వడ్డే లక్ష్మన్న, వడ్డె గంగన్న, వడ్డే వెంకటరాముడు, వడ్డే మంజునాథ్, వడ్డే మారుతి, వడ్డే సూర్య ప్రకాష్, మంజుల నారాయణ, వడ్డే నంది బాగేపల్లి వెంకటరాముడు, బాగేపల్లి వడ్డే రమణ, రుద్రంపేట వడ్డే కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### కరెంటు సమస్యపై సీఎండిని కలిసిన..

# అనంత వాటర్ ప్లాంట్ అసోసియేషన్ సభ్యులు



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి అనంతపురం జిల్లాలోని వాటర్ ప్లాంట్ అసోసియేషన్ సభ్యులు వాటర్ ప్లాంట్లకు కేటాయించిన క్యాటగిరి టూ ను తొలగించి కేటగిరి 3 లోకి మార్చమని తిరుపతిలోని విద్యుత్ శాఖ కార్పొరేట్ ఆఫీస్ ఉన్నతాధికారి సంతోషిరావును వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వాటర్ ప్లాంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రామ్మోహన్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుంచి జీవనోపాధి నిమిత్తమై వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకొని అతి తక్కువ ధరలకే నాణ్యత ప్రమాణాలతో కూడిన ప్యూరిఫికేషన్ వాటర్ ను ఇళ్ల వద్దకే సరఫరా చేస్తున్నామని, ఈ క్రమంలో పెరుగుతున్న కరెంట్ బిల్లులు కట్టలేక ఎంతో మంది వాటర్ ప్లాంట్లను తొలగించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వాటర్ ప్లాంట్ల విద్యుత్ బిల్లుల సమస్యలు పరిష్కరించి వాటర్ ప్లాంట్లకు కేటాయించిన కరెంటును క్యాటగిరి టు నుంచి క్యాటగిరి 3 లోకి మార్చమని అడిగేందుకు నేడు తిరుపతి లోని కార్పొరేట్ ఆఫీసు ఉన్నతాధికారికి వినతిపత్రం అందజేశామని తెలియజేశారు. ఈ సందర్భంగా ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ ఆఫీసు ఉన్నతాధికారి సంతోష్ రావు మాట్లాడుతూ.. సాధ్యమైనంత త్వరగా మీ సమస్యలకు పరిష్కార మార్గము చూపుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా నుండి వైస్ ప్రెసిడెంట్లు హరీష్, జగన్ వాటర్ ప్లాంట్ ఓనర్లు మురళి, మరియు తిరుపతి జిల్లాలోని వాటర్ ప్లాంట్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# డిజిటల్ బుక్ ను ఆవిష్కరించిన వైకాపా నేతలు



అగళి మేజర్ న్యూస్: మండల కేంద్రమైన అగళి బస్టాండ్ లోని దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద సోమవారం వైకాపా నాయకులు డిజిటల్ బుక్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మడకశిర వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఈరలక్క ప్ప మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వైకాపా కార్యకర్తల కోసం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ డిజిటల్ బుక్ ను ఆవిష్కరించార ని తెలిపారు. అగళి మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఏదైనా అన్యాయం జరిగితే ఎవరు అన్యాయం చేశారు వారి పేరుతో సహ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వెబ్ సైట్ లోకి పోయి రిజిస్టర్ చేసుకోవాల్సిందిగా ప్రతి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కోరడమైనది. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన క్యూఆర్ కోడ్ ను, వెబ్ సైట్ ను ఈరోజు లాంచ్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మడకశిర ఇన్చార్జ్ ఈరలకప్ప, కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మహేంద్ర, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు జయరామప్ప, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ జయకుమార్,మాజీ జెడ్పిటిసి శివన్న, లలితమ్మ, సర్పంచులు హనుమంతరాయప్ప, నటరాజు, కృష్ణప్ప, తిమ్మరాయప్ప, బోజే గౌడ, సన్నప్ప, లింగరాజు, ఈరన్న, హరీష్,హర్షవర్ధన్, గంగాధర్, శంకరప్ప,గిరీష్, ప్రకాష్ యాదవ్,మల్లికార్జున, కాంతన్న తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న బాస్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం ఉరవకొండ పట్టణం చౌడేశ్వరి కాలనీలో ఉండే మీ కృష్ణయ్యకు ముగ్గురు కూతుర్లు ఉన్నారు. పెద్ద కుమార్తె యశ శ్రీ 14 ఏళ్ళు మెదడులో రక్తస్రావం కారణంగా పక్షవాతం తో బాధపడుతూ ఉన్నది.అమ్మాయి తల్లిదండ్రులకి ఆర్థిక స్తోమత లేక బాస్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్.దీపక్ దయానంద ని సంప్రదించగా ఉదాత భక్తి సహాయంగా బాస్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్. దీపక్ దయానంద్ అమ్మాయి ఆరోగ్యం గురించి తెలుసుకొని కుటుంబ సభ్యుల అభ్యర్థన మేరకు ఒక వీల్ చైర్ ని బాస్ ఫౌండేషన్ ద్వారా అందజేశారు. అలాగే ఆ అమ్మాయి త్వరగా కోలుకోవాలని హృదయపూర్వకంగా కోరుకున్నారు.అలాగే ఇంకా ఎవరైనా అమ్మాయికి సహాయం చేయాలని కోరారు.

## సుప్రీం కోర్టు సీజేఐ పై దాడి

## పిరికిపందల చర్య : సాకేనరేష్



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్ పై ఒక మనువాది దాడి చేయడం పిరికిపందల చర్య అని బిసి రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు సాకేనరేష్ తీవ్రంగా ఖండించారు. సుప్రీం కోర్టు సీజేఐ పై దాడి చేయడం అంటే ఈ దేశ రాజ్యాంగంపైన దాడి చేయడమే అని,పతిపౌరుడు చివరి ఆశ్రయం మన హక్కులు స్వేచ్ఛ న్యాయవ్యవస్థపైన ఉన్న విశ్వాసాన్ని నిలుపాయని అటువంటి మహత్తరమైన సంస్థకు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ గవాయ్ పై దాడి వ్యక్తిపై దాడి కాదు భారత రాజ్యాంగం ప్రజాస్వామ్యం పై దాడి అని ఇలాంటి దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని బీసీఆర్పీఎస్ డిమాండ్ చేస్తోంది.

## జీఎస్టీ తగ్గింపుపై విస్తృత ప్రచారం

**- కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జి చంద్రశేఖర్., మాజీ సర్పంచ్ జైపాల్.**



మడకశిర, రూరల్ న్యూస్:మండల పరిధిలోని బుల్లసముద్రం గ్రామం లో సోమవారం బిజెపి కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ జైపాల్ అదర్యము లో కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపుతో ప్రధాని నరేంద్ర మోదికి, సీఎం చంద్రబాబు నాయుడు కు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,. ప్రధానంగా జీఎస్టి తగ్గడంతో దేశంలోని రైతులకు ఊరటగా ట్రాక్టర్ పై.50 వేల రూపాయల దరతగ్గిందని వారు తెలిపారు. చిరు వ్యాపారులకు కలిగే ప్రయోజనాలపై విలేజ్ అగ్రికల్చర్ ఆఫీసర్ చంద్ర గ్రామంలోని ప్రజలకు వివరించారు. అదేవిధంగా మెడికల్ షాపులు, వస్త్రదుకాణాలు, కిరాణా, పండ్ల దుకాణాలు తదితర వ్యాపార ప్రదేశాలను సందర్శించి, వ్యాపారులు %డ% ప్రజలతో మమేకమై జీఎస్టీ తగ్గింపు వల్ల కలిగే లాభాలను స్వయంగా వారు గ్రామ ప్రజలకు వివరించారు.ప్రజల్లో అవగాహన పెంచే విధంగా ప్రతి వ్యాపార ప్రదేశంలో ప్రత్యేక బోర్డులు ఏర్పాటు చేయాలని వ్యాపారులకు వారు సూచించారు. ప్రచార కార్యక్రమంలో పార్టీ బాలకృష్ణ. లెంకప్ప. నంజుండప్ప, హనుమంతు.కృష్ణప్ప పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### డి. చెక్కావారిపల్లిలో

## పోలీసుల అవగాహన కార్యక్రమం

**తనకల్లు మేజర్ న్యూస్** :మండల పరిధిలోని దిగువ చెక్కవారి పల్లిలో సోమవారం పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. రూరల్ సీఐ నాగేంద్ర, తనకల్లు ఎస్ఐ గోపి, పోలీసు సిబ్బందితో కలిసి గ్రామాన్ని సందర్శించి ప్రజలతో సమావే శమయ్యారు.ఈ సందర్భంగా సీఐ నాగేంద్ర మాట్లాడుతూ ప్రజలు రోడ్డు భద్రతా నియమాలను తప్పక పాటించాలన్నారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ వాడకంతో ప్రమాదాలను తగ్గించవచ్చని సూచించారు. మహిళలు, బాలికల రక్షణ కోసం ప్రభుత్వం ప్రారంభించిన శక్తి యాప్ వినియోగాన్ని ప్రతి మహిళ నేర్చుకోవాలని సూచించారు. ఎలాం టి ఇబ్బందులు ఎదురైనా పోలీసులను వెంటనే సంప్రదిం చాలని, మహిళా హెల్ప్‌లైన్ 112, 181 నంబర్లను గుర్తుంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తెలియని లింకులు, మెసేజ్‌లు, ఫోన్ కాల్స్‌పై నమ్మకం పెట్టుకోవద్దని హెచ్చరించారు. సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దని సూచించారు.కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామ పెద్దలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళకు రూ.10 వేలు ఆర్థిక సాయం చేసిన చక్రవర్తి



**హిందూపురం మేజర్ న్యూస్:** – స్థానిక పట్టణంలోని జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ లో తీవ్ర అనారోగ్యంతో చికిత్స పొందుతున్న పరిగి మండలం ఎర్రగుంట గ్రామానికి చెందిన రామాంజమ్మ కు హిందూపురం మండల జనసేన పార్టీ అధ్యక్షుడు చక్రవర్తి( చక్రి ) రూ. 10 వేలు హిందూపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ఆకుల ఉమేష్ తో కలిసి ఆర్థిక సాయం అందచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు చలపతి ,ప్రభు ,విజయ్ ,శివ, వెంకటేషులు, రాజు, యేసు, సుధాకర్, జాకిర్ ,నవీన్, ఇందు తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు అందజేత.

**- ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.**



**మడకశిర మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలోని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు క్యాంప్ కార్యాలయం వద్ద సోమవారం ఎమ్మెస్సార్ జిటి ఎస్ జిల్లాస్థాయి మహాత్మా గాంధీ లె దర్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా విజేతలుగా నిలిచిన క్రికెట్ జట్టు కెప్టెన్ సెహ్వాగ్, రన్నర్స్ టీం కెప్టెన్ చంద్రశేఖర్ రెడ్డి కి అదేవిధంగా మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ది సిరీస్, బెస్ట్ బ్యాట్స్ మేన్, బెస్ట్ బౌలర్, అవార్డు లను క్రీడాకారులకు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి అందజేశారు. అనంతరం విన్నర్స్ జట్టుకు 30,000 రన్నర్స్ జట్టుకు 20,000 రూపాయల నగదును వారు అందజేశారు.ఈ కార్యక్రమం లో అభిమాన్యు స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ నిర్వాహకులు నాగేంద్ర, మండల కన్వీనర్ నాగరాజు,కౌన్సిలర్ బలరాం, జడ్పీటీసీ ఉమేష్, నారాయణప్ప, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

### అంగన్ వాడీ కేంద్రాలు...

# చిన్నారుల మేధస్సుకు వెలుగులు

**- సీడీపీఓ లీలా పద్మావతి**

రాయదుర్గం, మేజర్ న్యూస్: అంగన్ వాడీ కేంద్రాల్లో ప్రీ స్కూల్ కిట్ల ద్వారా చిన్నారులకు బోధించే జ్ఞానం చిన్నారుల మేధస్సుకు వెలుగులు నింపుతుందని ఐసీడీఎస్ సీడీపీఓ అవుల లీలాపద్మావతి అన్నారు. రాయదుర్గం మండలంలోని కదరంపల్లి అంగన్ వాడీ కేంద్రంలో 8వ రాష్ట్రీయ పోషణ మాసోత్సవంలో భాగంగా సూపర్ వైజర్ నాగరత్నమ్మ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రీ స్కూల్ కిట్ల ను చూపుతూ పిల్లల్లో మేధోభివృద్ధి. భాషాభివృద్ధి సామాజిక భావోద్వేగాభివృద్ధితో పాటు అంగన్ వాడీ కేంద్రంలో అందించే పౌష్టికాహారం ద్వారా శారీరక అభివృద్ధి కూడా జరుగుతుందన్నారు. కావున చిన్నారుల తల్లిదండ్రులు తప్పకుండా పిల్లలను అంగన్ వాడీ కేంద్రాలకు పంపాలని ఆమె సూచించారు. అలాగే అంగన్ వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారం తీసుకోవడం వల్ల కలిగే లాభాలు, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, కిశోర బాలికలు స్వీయరక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆమె అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ కార్యకర్తలు కవిత, తిమ్మక్క, చిన్నారుల తల్లి దండ్రులు, అంగన్ వాడీ కేంద్రాల హెల్పర్లు పాల్గొన్నారు.

# తలుపుల పోలీసుస్టేషన్‌లో సిబ్బంది కొరత

**అరకొర సిబ్బంది నెట్టుకొస్తున్న వైనం**
**జిల్లా ఎస్పీ దృష్టి సారించి సిబ్బంది నియమించాలి మండల ప్రజలు**




**తలుపుల, మేజర్‌న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలోని ఎక్కడో మూల విసిరివేయుబడ్డట్లు గా ఉన్న తలుపుల మండల పోలీస్ స్టేషన్ లో పోలీసులు కొరతతో ఇటు ప్రజలు, అటు ఇతర శాఖల అధికారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాస్తవానికి తలుపుల పోలీస్ స్టేషన్ల పరిధిలో కొంత శాతం మేర వివాదాలు, ఘర్షణలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలు జరిగే మండలం గా ఉంటోంది. ఇందుకు ప్రధాన కారణం. తలుపులకు కడప జిల్లాలో సరిహద్దు ప్రాంతాలు ఉండడమే. అయితే ప్రతి పోలీస్ స్టేషన్ కు కనీసం 21 మంది పోలీస్ కానిస్టేబుల్ ఉండాలని ప్రభుత్వ జీవోలో ఆదేశాలు ఉన్నాయి. అయితే ఈ మండలంలో గత సంవత్సరం నుంచి పోలీస్ కానిస్టేబుళ్ళు , ఇతర మహిళా పోలీసులు, ఏఎస్ఐలు, హెూంగార్డు లు కొరత వేధిస్తోంది. తలుపుల మండలం అతి మారుమూల ప్రాంతాలలో ఉండడమే కాక, పలు గ్రామాలు అటవీ ప్రాంతాలకు అనుసంధానంగా ఉన్నాయి. అందుకే ఈ మండలం లో సాయంత్రం అవుతూనే పలు గ్రామాలకు చెందిన రైతులు, మహిళలు ఎంత అత్యవసర పని ఉన్న ఇళ్లకు చేరుకుంటారు. అయితే శాంతి భద్రతల పరిరక్షణ విషయానికొస్తే ఇక్కడ సిబ్బంది కొరత కారణంగా అసాంఘిక శక్తులు పెట్రేగి పోతున్నట్లుగా ఆరోపణలు లేకపోలేదు. జూదం, ఇతర చట్ట వ్యతిరేక కార్యకలాపాలు కొంతమంది యదేచ్ఛగా సాగిస్తూ తమ పబ్బం గడుపు తున్నట్లుగా తెలుస్తోంది. ఈ పోలీస్ స్టేషన్లో పోలీస్ కానిస్టేబుల్ ఇతర కిందిస్థాయి అధికారులు లేరన్న విషయం తెలుసుకున్న కొంతమంది చిన్న చిన్న నేరస్తులు సైతం తమ పబ్బం గడుపు కుంటూ గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నట్లుగా తెలుస్తోంది. సంబంధిత పోలీస్ స్టేషన్లో పరిధిలో కనీసమైన పోలీసు సిబ్బంది ఉంటే నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు చాలా వేసులుబాటుగా ఉంటుందని పలువు రు ప్రజా ప్రతినిధులు ఇతర శాఖల అధికారులు పేర్కొంటున్నారు. ఇది ఇలా ఉండగా ఉన్న అరకొర సిబ్బంది కోర్టు డ్యూటీలకు, ఇతర బందోబస్తులకు, నాగ బందీ చేయడానికి, గ్రామాల్లో కార్డు సెర్చ్ చేయడానికి ఎలా పడితే అలా ఉన్న వారిని ఉపయోగించుకొని వారికి కనీసం విశ్రాంతి సైతం లభించలేదని పలువురు అక్కడ పనిచేస్తున్న సిబ్బంది వాపోతున్నారు. శ్రీ సత్య సాయి జిల్లా నూతన ఎస్పీగా బాధితులు స్వీకరిం చిన సతీష్ కుమార్ తలుపుల పోలీస్ స్టేషన్లకు తగినంత పోలీసు బలగాన్ని నియమించాలని మండల వాసులు కోరుతున్నారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాలకు స్వచ్ఛ సేవ అవార్డు ప్రధానం

**నల్లమాడ, మేజర్ న్యూస్:** స్వచ్ఛ సేవా అన్ అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమంలో భాగంగా సోమవారం సత్య సాయి జిల్లాకేంద్రంలో నిర్వహించిన సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, పుట్టపర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సతీష్, వార్డెన్ సత్య నారాయణలకు అందజేశారు. స్వచ్ఛ సేవ అవార్డు గిరిజన ఆశ్రమ పాఠశాలకు రావడం పట్ల వారు జిల్లా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.






## ఉపాధి పనులను పరిశీలించిన ఏపీడి

**నల్లచెరువు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని పత్రవాండ్లపల్లి, పులిమివాండ్లపల్లిలలో సోమవారం మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా ప్లాంటేషన్ లను ఏపీడి బోయపాటి శకుంతల పరిశీలించారు. రైతులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి పథకాలను రైతులు సద్వినియోగం గ్రామ రైతులు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏపీఓ మంజునాథ్, ఈసీ సుబ్బారెడ్డి, టిఏలు అరుణ్, ఫీల్డ్ అసిస్టెంట్లు నరేంద్ర తదితరులు ఉన్నారు.

### పరిటాల శ్రీరామ్‌కి ఘన స్వాగతం పలికిన

# మల్లేనిపల్లి టీడీపీ నేతలు

**ధర్మవరం రూరల్ అక్టోబర్6 (మేజర్‌న్యూస్)** తుమ్మల పంచాయతీలో మంత్రి సత్య కుమార్ యాదవ్,తో కలసి వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడానికి వచ్చిన టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ కి మల్లేనిపల్లి గ్రామంలో టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికి గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ సహకారంతో తుమ్మల పంచాయతీలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం అభినందనీయ మన్నారు. పరిటాల శ్రీరామ్ గతంలో ఇచ్చిన హామీలను కూడా పూర్తి చేశారని వారు తెలిపారు.. ఈ కార్యక్రమంలోమల్లేనపల్లి చంద్ర. పీ నరసింహులు, బలరాం. పి సీనా. పి ఆదినారాయణ. ప్రసాద్. శ్రీకాంత్. రాము. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## వన్యప్రాణుల సంరక్షణ మన అందరి బాధ్యత



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్** వన్యప్రాణులను సంరక్షించి వాటి మనుగుటకు ఎలాంటి ఆటంకాలను కలిగించకుండా కాపాడుకోవాలని బుక్కపట్నం రేంజ్ ఎఫ్ ఎస్ ఓ చంద్ర నాయక్ పేర్కొన్నారు. 73వ జాతీయ వన్యప్రాణి వారోత్సవాలు లో భాగంగా బుక్కపట్నం రేంజ్ పుట్టపర్తి సెక్షన్ అమగొండపాలెం వెస్ట్ బీట్ ఆధ్వర్యంలో పెడపల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమంలో నిర్వహించారు. ఇందులో భాగంగా వన్యప్రాణుల జీవనశైలి, ఆవశ్యకత, వాటి పరిరక్షణ గురించి విద్యార్థులకు తెలియజేశారు. గ్రామాల్లో ఎవరైనా వన్యప్రాణులను బంధించిన లేక వేటాడిన, తమ దృష్టికి తీసుకురావాలని, వాటిని రక్షించడం వలన ప్రకృతి పర్యావరణానికి మేలు చేకూర్చిన వారైతారని కార్యక్రమంలో ఎఫ్ ఎస్ ఓ చంద్ర నాయక్ చిన్నప్పయ్య, రామక్రిష్ణ, గంగాధర, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పుస్తకాలు పెన్నులు పంపిణీ



**తలుపుల, మేజర్ న్యూస్:** మండలం లోని పొలతలవాండ్లపల్లి పంచాయతీ దేవరపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, విద్యార్థినుల కు సోమవారం రూరల్ డెవలప్మెంట్ ఫ్రెండ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యా సామాగ్రిని అందించారు. ట్రస్టు సభ్యులు మన్సూర్ మాట్లాడుతూ దేవరపల్లి మండల కేంద్రానికి చాలా దూరం, కొండ ప్రాంతమని ఈ పాఠశాలలో చదివే విద్యార్థులంతా పేదవారే అని, నిరుపేద విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి వెళితే వారి కుటుంబంతో పాటు దేశం కూడా బాగుంటుందని తెలియజేస్తూ.. ఎప్పటికీ ఈ ఫ్రెండ్స్ ట్రస్ట్ పేదవారికి తోడు నీడగా ఉంటుందన్నారు. ఎల్లవేళలా పేద ప్రజల కోసమే ఈ ట్రస్ట్ పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయులు ప్రకాష్ రెడ్డి, షామీర్, బావాజీ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఈదులబలాపురం చెరువుకు గండి



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలం లోని ఈదులబలాపురం చెరువు కట్టకు గండి పడింది. ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి మంచే పల్లి చెరువు మరువపారడంతో బాలా పురం చెరువుకు భారీగా వర్షపు నీరు చేరడం పై చెరువు కట్టకు గండి పడింది. గ్రామ ప్రజలతో పాటు టీడీపీ నాయకులు నరసింహ మూర్తి, ఆయకట్టు ప్రెసిడెంట్ కిష్టప్ప, ఫీల్డ్ అసిస్టెంట్ అనిల్ కుమార్, గ్రామస్థులు ఇసుక మూటలు వేసి చెరువు కట్టకు పడిన గండిని తాత్కాలికంగా పూడ్చడం జరిగింది. ఇరిగేషన్ శాఖ అధికారులు తగిన చర్ల తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చొరవతో లబ్ధిదారునికి చేయూత



**నల్లమాడ, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన శమంతకమని అనే లబ్ధిదారు 2008లో ఇందిరమ్మ పక్కా గృహాల్లో ఇల్లు మంజూరు అయింది. అయితే ఆధార్ తప్పదు కారణంగా గత 15 సంవత్సరాల జిల్లా అధికారులకు వినతి పత్రాలు అందజేసింది.. అయినా సమస్య పరిష్కారం కాలేదు. గత నెల 29న కలెక్టర్కు శమంతక మని వినతి పత్రం అందజేసింది. అక్కడే ఉన్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేక సర్వతో కలెక్టర్ శ్యాం ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లి లబ్ధిదారు సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరడం జరిగింది. సమస్య పరిష్కారం కావడంతో అలాగే నల్లమాడకు చెందిన లబ్ధిదారు రామచంద్ర కలెక్టర్, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలియజేశారు. సోమవారం హౌసింగ్ కార్యాలయంలో హౌసింగ్ పీడీ వెంకటనారాయణ ఆదేశాల మేరకు హౌసింగ్ ఏఈ యశ్వంత్ చేతుల మీదుగా గృహ నిర్మాణానికి మంజూరు పత్రాన్ని అందజేశారు. నాయకులు డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, పాపారాయుడు, కొండ్రెడ్డి, బయారెడ్డి పాల్గొన్నారు.

## నివాళులర్పించిన మాజీ మంత్రి పల్లె, ఎమ్మెల్యే సింధూర రెడ్డి

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో విశ్రాంత విఆర్ఓ రాజశేఖర్ రెడ్డి తన నివాసంలో అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మృతుడి సమీప బంధువులు, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి శాసనసభ్యులు పల్లె సింధూర రెడ్డిలు తమ కుటుంబ సభ్యులతో నివాసానికి చేరుకొని భౌతిక ఖాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. విశ్రాంత విఆర్ఓ తో తమకున్న అనుబంధాన్ని ప్రజలతో నెమరు వేసుకున్నారు.